విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లలో ముందస్తు చర్యలు

కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర-భీమవరం: సమస్యాత్మక పోలింగ్ స్టేషన్స్‌ను పక్కాగా గుర్తించి, సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంభందిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ స్పందన సమావేశమందిరంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అజిత వేజెండ్లతో కలిసి సమస్యాత్మక పోలింగ్ స్టేషన్స్, ప్రాంతాల గుర్తింపు, ముందస్తు చర్యలుపై జిల్లాలోని అన్ని నియోజకవర్గాల అర్.ఓ.లు, ఎఇఆర్ ఓలు (తహశీల్దార్లు), నియోజకవర్గ ఈఆర్ఓలు, పోలీసు అధికారులు, తదితరులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకునేందుకు అనుకూలమైన వాతావరణానికి అధికారులు కృషి చేయాలన్నారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ స్టేషన్స్, ప్రాంతాలను ముందస్తుగా తీసుకోవాలిసిన చర్యలపై ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. ఇప్పటికే కొన్ని సున్నితమైన, సమస్యాత్మకమైన పోలింగ్ స్టేషన్లను గుర్తించారని గత ఎన్నికల సమయాల్లో జరిగిన గొడవలు, ప్రలోభాలు, మతపరమైన ఘర్షణలు, రాజకీయపరమైన ఘర్షణలు, ఫిర్యాదులు, ఓటర్లను భయభ్రాంతులు చేయడం మొదలగు విషయాలను పరిశీలించి ఇంకా ఏవైనా సమస్యాత్మక పోలింగ్ స్టేషన్స్ ఉంటే తక్షణమే గుర్తించి రిపోర్ట్ ను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అజిత వేజెండ్ల మాట్లాడుతూ గత ఎన్నికలలో ఎదురైన ప్రతి సంఘటనను పరిగణలోనికి తీసుకుని సమీక్షించుకోవాలన్నారు. బైండవర్ చేయవలసిన వారిని గుర్తించి బైండవర్ చేయాలన్నారు. కులాలు, మతాలు కారణం గొడవలు తలెత్తకుండా ముందస్తుగా గుర్తించి చర్యలు చేపట్టాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోను చిన్న సంఘటన కూడా జరగకుండా ఎన్నికలు పూర్తి చేయుటకు పక్కా ప్రణాళికలను అధికారులు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి జిల్లా రెవెన్యూ అధికారి బి.శివనారాయణ రెడ్డి, జిల్లా ఏయస్పి వి.భీమారావు, సెబ్ ఏయస్పి ఏటివి రవి కుమార్, భీమవరం ఆర్డీవో కే.శ్రీనివాసులురాజు, తాడేపల్లి గూడెం ఆర్డీవో కె.చెన్నయ్య, తణుకు పురపాలక సంఘం కమిషనరు బి.వెంకట రమణ, స్వామి నాయుడు, డిఎస్పిలు, సి.ఐలు, ఎస్ హెచ్ ఓ లు, ఎలక్షన్ సూపరింటెండెంటు సి.హెచ్.దుర్గా ప్రసాదు, డిప్యూటీ తహశీల్దారు యం.సన్యాసి రావు, తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు నగరపాలక సంస్థ

బహిరంగ వేలము నోటీసు

ఆర్.ఓ.సి.నెం.169769/2024/ఎ1 తేది: 07-03-2024

ఏలూరు నగరపాలక సంస్థ ఆధీనములోగల వివిధ మార్కెట్ల యందు **2024-2025** సంవత్సరమునకు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ **నెం.45 తేది.23.02.2024** నందలి నిబంధనలు ప్రకారము **ది.01.04.2024 నుండి ది.31.03.2025 వరకు** గల **12** నెలల కాలమునకు గాను వివిధ మార్కెట్ల యందు ఆశీలు వసూలు చేసుకొను గుత్తహక్కు లీజుకిచ్చుటకు **ది.15.03.2024 శుక్రవారం ఉదయం గం.11.00లకు** బహిరంగ వేలము నిర్వహించబడును. బహిరంగ వేలములో పాల్గొనదలచిన వారు, బహిరంగ వేలములో పాల్గొనుటకు కావలసిన ధృవ పత్రములు అన్నియు ఏలూరు నగరపాలక సంస్థ రెవెన్యు విభాగము నందు **ది. 14.03.2024. సాయంత్రం 5.00 గంటల లోపు** దాఖలు పర్చవలెను. పాట పాడదలిచిన వారు బహిరంగవేలమునకు సంబంధించిన షరతులను ఆఫీసు పనివేళలలో రెవెన్యూ విభాగము వారి నుండి పొందగలరు. ఇతర వివరములకు ఆఫీసు పనిచేయువేళలలో అడిగి తెలుసుకొనవచ్చును. **సంప్రదించవలసిన ఫోన్ నెం. 9849907144, 7013187783. 9492974794.**

కమీషనర్, నగరపాలక సంస్థ, ఏలూరు.

ఏలూరు నగరపాలక సంస్థ

బహిరంగ వేలము నోటీసు

ఆర్.ఓ.సి.నెం.71427/2023/ఎ1 తేది: 07-03-2024

ఏలూరు నగరపాలక సంస్థ ఆధీనములోగల మేకల కబేళ యందు **2024-2025** సంవత్సరమునకు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ **నెం.45 తేది.23.02.2024** నందలి నిబంధనలు ప్రకారము **ది.01.04.2024 నుండి ది.31.03.2025 వరకు** గల **12** నెలల కాలమునకు గాను మేకల కబేళ గుత్తహక్కు లీజుకిచ్చుటకు **ది.15.03.2024 శుక్రవారం ఉదయం గం.11.00లకు** బహిరంగ వేలము నిర్వహించబడును. బహిరంగ వేలములో పాల్గొనదలచిన వారు, బహిరంగ వేలములో పాల్గొనుటకు కావలసిన ధృవ పత్రములు అన్నియు ఏలూరు నగరపాలక సంస్థ రెవెన్యు విభాగము నందు **ది. 14.03.2024. సాయంత్రం 5.00 గంటల లోపు** దాఖలు పర్చవలెను. పాట పాడదలిచిన వారు బహిరంగవేలమునకు సంబంధించిన షరతులను ఆఫీసు పనివేళలలో రెవెన్యూ విభాగము వారి నుండి పొందగలరు. ఇతర వివరములకు ఆఫీసు పనిచేయువేళలలో అడిగి తెలుసుకొనవచ్చును. **సంప్రదించవలసిన ఫోన్ నెం. 9849907144, 7013187783. 9492974794.**

కమీషనర్, నగరపాలక సంస్థ, ఏలూరు.

PUBLIC NOTICE

Known to all that applicant Chegondi Srinu, S/o. Chegondi Suryanarayana and Co-Applicant Chegondi Ramudu, S/o Chegondi Srinu and Chegondi Venkata Lakshmi W/o Chegondi Srinu have been sanctioned a Housing Loan by Repco Home Finance Ltd., for Purchase of House.

West Godavari District,Bhimavaram District Registrar office jurisdiction , Tanuku Sub registrar office ,Undrajavarm Mandal,Palangi Grama panchayat Area,nearest Door No.1-74,Palangi Vilage ,R.S.No.104/3,Subsequently revised survey no.104/3C, poora Ac.0-15 out of in it Southern side Ac.0-08 cents 402 square yards out of in it on southern side 163.14 at present measurement 158 square yards of site bounded by :

East : left to the passage way 12-0" Feet width Road 34-0" Feet
West : compound wall belongs to kouju satyam 32-09" Feet
North : site belongs to vummidi satyanarayana 43-0"Feet
South : site belongs to velicheti Adiyya 42-3"Feet

Within the above said boundaries Which is an extent of 158 square yards of site OR 132.10 square meters of vacant site with all easementary rigths,i.e., passage,etc.,is in favor of V V S N Hari Krishna proposed to sell the same to Chegondi Srinu and the same to mortgaged by Chegondi Srinu in favour of Repco Home Finance ltd., Rajahmundry Branch to avail Housing loan for Purchase of House Rs.30,00,000/- anybody having interest or claims over the property shall intimate to us with in 7 days from the date of this publication in writing.

Murali Krishna P, Advocate
Office : D No.10-09-15, Opp Post Office, Gowthami Nagar, Kovvur.

ఉపాధ్యాయుల బోధనపై పర్యవేక్షణ

ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్.ఎం.ఎస్ విధానం ఏర్పాటుకు సన్నాహాలు

విశాలాంధ్ర బ్యూరో -ఏలూరు: ఉపాధ్యాయుల హాజరు... విద్యార్థుల హాజరు... మధ్యాహ్న భోజనంహాజరు...టాయిలెట్స్ ఆన్‌లైన్‌లో నిర్వహణ... తదితర అంశాల పర్యవేక్షణ కోసం ఇప్పటివరకు విద్యాశాఖ అందుబాటులో ఉన్న టెక్నాలజీని వినియోగిస్తూ వస్తోంది. ఇక ఇప్పుడు తరగతి గదిలో ఉపాధ్యాయులు అనుసరిస్తున్న బోధనా పద్ధతుల పర్యవేక్షణ కోసం ఆర్ఎంఎస్ (రిమోట్ మానిటరింగ్ సిస్టం) అనే ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగంలోకి తెస్తోంది. ముఖ్యంగా కోట్ల రూపాయల ఖర్చుతో ప్రభుత్వ పాఠశాలలకు సరఫరా చేసిన ఐ ఎఫ్ పి (ఇంటర్ యాక్టివ్ ఫ్లాట్) ప్యానల్స్, స్మార్ట్ టీవీలకు ఆర్ ఎం ఎస్ టెక్నాలజీని అనుసంధానం చేసి మరింత సమర్థవంతంగా విద్యార్థుల బోధన జరపాలన్నది విద్యాశాఖ ముఖ్య ఉద్దేశంగా కనిపిస్తోంది. టెక్టరో అనే సంస్థ ఇందుకు సంబంధించి ఏర్పాట్లు ముమ్మరంగా చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విధానంలో ఆండ్రాయిడ్ బాక్సులను టీవీ/ ఐ ఎఫ్ పి లకు హెచ్ డిఎంఐ కేబుల్ తో కలుపుతారు. వీటిని పాఠశాలలో ఇంటర్నెట్ ద్వారా విద్యాశాఖ కార్యాలయానికి అనుసంధానం చేస్తారు. ఇనస్టలేషన్ పూర్తి అయిన వెంటనే రిమోట్ మానిటరింగ్ సిస్టం అమలులోకి వస్తుంది. అప్పటినుంచి తరగతి గదిలో ఉపాధ్యాయులు ఐఎఫ్ పి/స్మార్ట్ టీవీ లను బోధనకు వాడుతున్న విధానం తెలుస్తుంది. ఉపాధ్యాయులు ఐఎఫ్ పి/స్మార్ట్ టీవీ క్లాస్ రూమ్‌లో వాడుతూ ఉంటే స్క్రీన్ కాస్ట్ అవుతూ ఉంటుంది. తద్వారా ఏ ఉపాధ్యాయుడు ఏ సబ్జెక్టుకి ఎంత శాతం ఐఎఫ్ పి/స్మార్ట్ టీవీ లను వినియోగించారో తెలుస్తుంది. క్లాస్ రూమ్‌లో టోఫెల్ వీడియోలు వాడకం, ఐఎఫ్‌పిలో కంటెంట్ వినియోగం కూడా తెలుస్తుంది.

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యాశాఖ సౌకర్యాలు ఏర్పాటు చేస్తోంది. ఇందులో భాగంగా ఒక్కొక్కటి సుమారు మూడున్నర లక్షల విలువైన ఇంటర్ ఆక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ (ఐ ఎఫ్ పి), ఒక్కొక్కటి సుమారు రూ.1 లక్ష విలువైన స్మార్ట్ టీవీలు ప్రభుత్వ పాఠశాలలో గత ఏడాది ఏర్పాటు చేశారు. ఈ పరికరాలు అన్నింటిని మరింత సక్రమంగా వినియోగించేందుకు ఆరు ఏం ఎస్ (రిమోట్ మానిటరింగ్ సిస్టం) అమల్లోకి ప్రభుత్వం తీసుకొస్తున్నట్లు విద్యాశాఖ వర్గాలు చెబుతున్నాయి.

ఉపాధ్యాయ సంఘాల ఆగ్రహం

ప్రభుత్వం ఉపాధ్యాయులపై కక్షగట్టి ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం వలన ఉపయోగం ఉండ బోదని ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికే 12 రకాల యాప్‌లను ఉపాధ్యాయులు వినియోగిస్తున్నారని ఇప్పుడు బోధనపై పర్యవేక్షణతో రావడం ఉపాధ్యాయులను వేధింపులకు గురి చేయడమేనని మండిపడుతున్నారు.

అదనపు బాధ్యతలతో బోధన ఎలా?

ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించడం తొలి అంశంగా ఉండాలి. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బోధనేతర పనులకు తొలి ప్రాధాన్యం ఇవ్వడంతో బోధన గాడి తప్పిందని చాలా కాలంగా ఉపాధ్యాయ సంఘాలు ఆందోళనలు చేస్తున్నారు. పాఠశాలకు వెళ్లినప్పటి నుంచి తిరిగి సాయంత్రం ఇంటికి వెళ్లేంతవరకు పలు రకాల యాప్ లలో ఫోటోలు, విద్యార్థుల హాజరు అప్ లోడ్ చేయడానికి ఎక్కువ సమయం కేటాయించవలసి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో బోధన చేయడానికి సమయం చాలడం లేదని ప్రభుత్వం దూరదృష్టితో ఆలోచన చేసి బోధనకే ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

గూడ్స్ షెడ్డు ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన

పాల్గొన్న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్

విశాలాంధ్ర-ఏలూరు: దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మంగళ వారం దేశంలోని పలు రైల్వే ప్రాజెక్టులకు వర్చువల్ రీతిలో శంఖుస్థాపన చేసి జాతికి అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏలూరు రైల్వే స్టేషన్ లోని గూడ్స్ షెడ్ ఆధునికీకరణ పనులకు కూడా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్‌గా శంఖుస్థాపన చేశారు. ఏలూరు రైల్వే స్టేషన్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ ను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, ఏలూరు రేంజి డి.ఐ.జి. జి.వి.జి అశోక్ కుమార్, జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి, విజయవాడ రైల్వే డీఆర్ఎం నరేంద్ర ఏ. పాటిల్ ప్రభృతులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు కనకమేడల రవీంద్ర కుమార్, ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్, దక్షిణ మధ్య రైల్వే ఏజీఎం ఆర్ ధనుంజయులు, ఏలూరు ఆర్డీఓ ఎన్ .ఎస్.కె. ఖాజావలి , ప్రభృతులు పాల్గొన్నారు.

నాణ్యతగా ఉపాధి పనులు

లక్ష్యాన్ని చేరుకుంటున్న పథకం

విశాలాంధ్ర - లింగపాలెం : 2023-24 సంవత్సర కాలంలో లింగపాలెం మండలంలో పూర్తి చేయాల్సిన ఉపాధి పనులు దాదాపు పూర్తవుతున్నాయని ఎపిఓ వరలక్ష్మి తెలిపారు. ఈ పనులకు సంబంధించిన వివరాలను ఈమె వెల్లడించారు. 2023 మార్చి నుంచి ఈ ఏడాది మార్చి చివరకు ఏడు లక్షల 18 వేల పనిదినాలు చేయాల్సి ఉందని ఇప్పటికి 6 లక్షల 64 వేల పనిదినాలు పూర్తయ్యాయని, మరో 15 రోజుల్లో మిగిలిన పనిదినాలు పూర్తవుతాయని అన్నారు. ఇప్పటికి దాదాపు రూ. 16 కోట్లు కూలీలకు వేతనంగా చెల్లించామని అన్నారు. మండలంలో 15 వేల జాబ్‌కార్డులు ఉన్నాయని తెలిపారు. మండలం లోని 22 పంచాయతీలలో ఉపాధి పనులు జరుగుతున్నాయని, ప్రతీ రోజు 2 వేల 500 కూలీలు పనులకు వస్తున్నారని వివరించారు. వేసవిలో కూలీలకు ఇబ్బంది లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని, ప్రతీ పనిని నాణ్యతగా చేయటంతోపాటు కనీస కూలి పడేలా శ్రద్ధ చూపుతున్నామని అన్నారు. అవకతవకలు లేకుండా క్షేత్రస్థాయిలో జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు వివరించారు.

చేయూత చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర - ముసునూరు: ఆడపడుచులందరూ కలిసి సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మరల ముఖ్యమంత్రిని చేయాలని నూజివీడు శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు కోరారు. మంగళవారం మండలంలోని ముసునూరు వెలుగు కార్యాలయంలో జెడ్పీటీసీ డాక్టర్ ప్రతాప్,ఎంపిపి కొండా దుర్గాభవాని ఆధ్వర్యంలో చేయుత చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మేకా వెంకట ప్రతాప్ అప్పారావు మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడమేతప్ప అమలు పర్చడంలో చాలా వెనుకబాటు తనంవుందన్నారు.ఈ పథకాలన్నీ అమలు కావాలంటే మరల జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని కోరారు. ఏలూరు పార్లమెంట్ సభ్యులు కారుమూరి సునీల్ కుమార్ మాట్లాడుతూ వాలంటీర్ల వ్యవస్థ తీసుకువచ్చి దేశంలోనే నెంబర్‌వన్ ముఖ్యమంత్రిని నిరుపించారన్నారు.ఈ కార్యక్రమంలో జగనన్న ఇండ్ల స్థలాల శాశ్వత పట్టాలు పంపిణీ చేశారు. నూజివీడు మార్కెట్ యార్డు ఛైర్మన్ కంభాల కృష్ణ వేణి రాంబాబు, వైస్ ఎంపిపి కోటగిరి రాజానాయన,వైస్ ఎంపిపి పాముల గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు విద్యే మార్గం

విశాలాంధ్ర -భీమవరం: మహిళలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ముందుకు రావాలంటే విద్య ఒక్కటే మార్గమని, విద్య లేని మహిళకు భవిష్యత్ శూన్యమని పలువురు వక్తలు అన్నారు. ఆర్.ఆర్.డి.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పలు రంగాల్లో సేవలందించిన మహిళలను సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుంటున్నారని, మహిళ సాధికారిత సాధించవలసి ఉందన్నారు. కార్యక్రమంలో భాగంగా ఉండి ఎమ్మెల్యే రామరాజు సతీమణి మంతెన సుష్మా, ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు అరేటి రాణి, ఎస్ వి ఎల్ నాగమణి, అడ్డాల సుభద్ర, కె.విజయలక్ష్మి, మహిళా అధ్యాపకులను సత్కరించి వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతు లను అంద జేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె. ప్రసూన అధ్యక్షతన జరిగిన కార్యక్ర మంలో వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి కాంతం, చెరుకువాడ రంగసాయి, పిడి ధనుంజయ అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, VEERAVALLI AMRUTHA VARSHINI (New Name) W/o. PAVAN KUMAR, Previously called VEERAVALLI JNANA AMRUTA VARSHINI (Old Name), Resident of D. No.1-42, Panchayathi Street, Sidhantham Village, Penugonda Mandal, W.G.Dist, Andhra Pradesh, Pin : 534 326, I have Changed my Name from VEERAVALLI JNANA AMRUTA VARSHINI (Old Name) To VEERAVALLI AMRUTHA VARSHINI (New Name) For all practical purposes .

బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మహాసభ జయప్రదం చేయండి

విశాలాంధ్ర-తణుకు : ఈనెల 15వ తేదీన తణుకులో జరగనున్న బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా 6 వ మహా సభను జయప్రదం చేయాలని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బొల్లాడ నాగరాజు పిలుపునిచ్చారు. ఈనెల 15న తణుకులో జరగనున్న పశ్చిమ గోదావరి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం 6 వ మహాసభ కరపత్రాలను తణుకు చుట్టు ప్రక్కన గ్రామాలలో పనిచేస్తున్న భవన నిర్మాణ కార్మికులను కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిధిలో భవన నిర్మాణ రంగంపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులు అత్యధిక సంఖ్యలో ఉన్నారని, కార్మికుల జీవన స్థితిగతులు దుర్భరంగా ఉన్నాయని, ప్రభుత్వాలు వారిని పట్టించుకోవడంలేదన్నారు. వారి సంక్షేమం కోసం హక్కుల కోసం జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం కృషి చేస్తుందని అన్నారు. అనుబంధ సంఘాల ప్రతినిధులు కార్మికులు పాల్గొని ఈ సభను జయప్రదం చేయాలని కోరారు. ఆయన వెంట భవన కార్మిక సంఘ నాయకులు, కార్మికులు తదితరులు ఉన్నారు.

సీపీఐ తిమ్మనగుంట గ్రామ శాఖ కార్యదర్శి వెంకటేశ్వరరావు మృతి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు పనులు నిర్వహిస్తున్న క్రేన్ ఢీ కొని కొయ్యలగూడెం మండలం తిమ్మన కుంట గ్రామ సిపిఐ శాఖ కార్యదర్శి దగాని వెంకటేశ్వరరావు మృతి చెందిన సంఘటన మండలంలో ఎర్రంపేట గ్రామంలో చోటు చేసుకుంది. దగాని వెంకటేశ్వరరావు తన ద్విచక్ర వాహనమైన టీ వీ ఎస్ ఎక్సెల్ వాహనంపై వెళుతుండగా క్రేన్ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడని గ్రామస్తులు పేర్కొన్నారు. దగాని వెంకటేశ్వరరావు మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న సిపిఐ మండల కార్యదర్శి జమ్మి శ్రీనివాసరావు, మండల సహాయక కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు సంఘటనా స్థలానికి చేరుకుని తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.

ఎన్నికల సక్రమ నిర్వహణకు ఆర్ఓలది గురుతరబాధ్యత : కలెక్టర్ సుమిత్‌కుమార్

విశాలాంధ్ర-భీమవరం:ఎన్నికలు సక్రమ నిర్వహణలో రిటర్నింగ్ అధికారులపై గురుతరమైన బాధ్యత ఉందని జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు.మంగళవారము స్థానిక కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో సమావేశమయ్యి ఎన్నికల నిర్వహణలో పాటించాల్సిన విధివిధానాలు, ఎన్నికలకు సంబంధించి అర్.ఓ స్థాయిలో ఉత్తర్వులు, నామినేషన్ల ప్రక్రియ, పోస్టల్ బ్యాలెట్, నియోజవర్గ స్థాయిలో శిక్షణా తరగతుల ఏర్పాటు, శిక్షణా సెంటర్స్ గుర్తింపు, కంట్రోల్ రూమ్ ఏర్పాటు, యం.సి.సి, ఎన్నికల వ్యయం, ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎస్ టి, వి.ఎస్.టి, వి వి టి, అకౌంట్స్, ఫిర్యాదులు, రిపోర్ట్స్, రవాణా, పోలింగ్ కేంద్రాల మేనేజ్మెంట్ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో ఎన్ని సార్లు ఎన్నికల విధులు నిర్వహించినను మళ్ళీ ఎప్పుడు కొత్తగా ఉంటుందన్నారు. ఎన్నికల విధులకు సంబంధించిన హ్యాండ్ బుక్ ను పూర్తిగా చదువుకోవడం వల్ల ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించవచ్చున్నారు. వివిధ రకాల మేనేజ్మెంట్ టీమ్స్ అధికారులు సిబ్బంది సమన్వయం చేసుకొని ఎలాంటి చిన్న పొరపాట్లు జరగకుండా ఎన్నికలు నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్క ఫిర్యాదును పేపర్‌పై పెట్టాలన్నారు. మండలాల పరిధిలో యం సి సి కి సంబంధించి మండల స్థాయిలో యంపీడీఓలు, మున్సిపల్ పరిధిలో కమిషనర్లు పరిశీలించాలన్నారు. ఎలక్షన్స్ కోడ్ వచ్చినప్పటి నుండి ప్రభుత్వ, ప్రవేటు స్థలలలో రాజకీయ పార్టీలు నిర్వహించే సమావేశాలకు సంబంధించి ముందుగా డిఎస్పీ నుండి పర్మిషన్ తీసుకోవాల్సి ఉంటుందన్న సమాచారాన్ని రాజకీయ పార్టీల నాయకులకు తెలియజేయాలన్నారు. రాజకీయ పార్టీలు నిర్వహించే సమావేశాలకు సంబంధించి ఖర్చును ఆ యా పార్టీల అకౌంట్స్ జమచేయాలని, నామినేషన్ వేసిన రోజు నుండి ఖర్చులు అభ్యర్థి ఖాతాలకు జమచేయాలన్నారు. అకౌంట్స్ టీమ్స్ తప్పని సరిగా ఏ రోజు చేసిన ఖర్చులను ఆరోజే షాడో రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. .ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా రెవిన్యూ అధికారి బి. శివనారాయణ రెడ్డి, రిటర్నింగ్ అధికారులు కె.శ్రీనివాసులు రాజు, కె.చెన్నయ్య, స్వామి నాయుడు, వెంకట రమణ, ఎలక్షన్స్ సూపర్డెంటు సి.హెచ్.దుర్గా ప్రసాదు, ఎలక్షన్స్ డిప్యూటీ తహశీల్దారు యం.సన్యాసిరావు, పాల్గొన్నారు.

ఉచిత దంత వైద్య శిబిరం

విశాలాంధ్ర -ఏలూరు: స్థానిక సిహెచ్ఎస్ డి సెయింట్ థెరిస్సా స్వయం ప్రతిపత్తి మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, ఎన్.ఎస్.ఎస్ దత్తత గ్రామమైన వైఎస్ఆర్ కాలనీలో మంగళవారం ప్రత్యేక దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ దంత వైద్య శిబిరంలో ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ జి. చందన, దంత ధావనం చేసే విధానం, దంత సమస్యలు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేశారు. అతి చల్లని పానీయాలు, శీతల పానీయాలు, జంక్ ఫుడ్స్ ఎక్కువగా తీసుకోవడం వల్ల ఈ రోజుల్లో ఎక్కువమంది దంత సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారన్నారు. చిగుళ్ళ పూత, పిప్పి పళ్ళు, దంతాల నొప్పులు, పళ్ళు అరిగిపోవడం వంటి సమస్యలతో బాధపడుతున్న దాదాపు 90 మంది ఈ శిబిరానికి హాజరుకాగా వారికి పరీక్షలు చేసి, తగిన మందులు సూచించి, పేస్ట్ ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోఆర్డినేటర్ డిస్ట్రిక్ట్ ఉమెన్ సర్వీసెస్ లయన్ పద్మావతి, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె. బ్యూలా స్వరూపారాణి, పి.విజయలక్ష్మి, 50 మంది ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ఎల్ఐసి మెగా బిజినెస్ డే జయప్రదం చేయండి

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: అఖిలభారత బీమా ఉద్యోగుల సంఘం దేశ వ్యాప్తంగా ఇచ్చిన మెగా బిజినెస్ డేను ఈనెల 13న జీవిత బీమా సంస్థను మరింత పటిష్టం చేయాలని అఖిలభారత బీమా విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు గరికపాటి బాపయ్యశర్మ మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. గడచిన 68 సంవత్సరాల్లో రూ.5కోట్ల పెట్టుబడితో ప్రారంభమై రూ.45 లక్షల కోట్ల రూపాయల ఆస్తులతో జీవిత బీమా సంస్థ ఎదిగింది అన్నారు. ప్రజల సొమ్ము ప్రజా సంక్షేమానికే అనే లక్ష్యంతో పని చేస్తుందన్నారు. ఇంటింటా బీమా పాలసీ తీసుకుని ఈనెల 13న ఒక జీవిత బీమా పండుగగా ఏజెంట్లు పట్టాదారులు ప్రజలు జరుపుకోవాలని బాపయ్య శర్మ పిలుపునిచ్చారు. ఏజెంట్లు ఉద్యోగులు చేస్తున్న కృషికి అందరూ మద్దతు ఇవ్వాలన్నారు. ఎల్ఐసిని ప్రభుత్వ రంగ సంస్థగా మరింత పటిష్ట పరచాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

15న మినీ జాబ్ మేళా

విశాలాంధ్ర-ఏలూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్, జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో సెంట్ థెరిసా డిగ్రీ (మహిళ) కళాశాల, ఏలూరులో ఈనెల 15న మినీజాబ్ మేళా నిర్వహిస్తు న్నట్లు ఏలూరు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఘంటా సుధాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మినీ జాబ్ ఫెయిర్‌లో టెక్నోటాస్క్, హెట్రో లాబ్స్, ఇన్నోవసోర్స్ కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని, సుమారు 320 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు.ఈ మినీ జాబ్ మేళాకు ఇంటర్, డిగ్రీ, పి.జి, బి.టెక్ వంటి విద్యార్హతలు ఉండి 18-35 సంవత్సరాల వయస్సుగల వారు అర్హులని తెలిపారు. ఇతర వివరాలకు 9493482414, 9666322032, 9652503799ను (9988853335 - టోల్ ఫ్రీ) ఈ జాబ్‌మేళాకు హాజరయ్యే అభ్యర్థులు తమ బయోడేటా, సర్టిఫికెట్స్ నకళ్లతో హాజరు కావాలని ఆయన తెలిపారు.

జగన్‌ను గద్దెదింపటం కోసమే పొత్తు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : టిడిపి, జనసేన పొత్తుతో రాష్ట్రంలో మార్పు వచ్చిందని సైకో రెడ్డిని గద్దె దించడం కోసమే టిడిపి,జనసేన, బిజెపి పార్టీలు ఒకటయ్యాయని తెదేపా కొయ్యలగూడెం పట్టణ అధ్యక్షులు జేష్ట రామకృష్ణారావు విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. రామకృష్ణారావు ఇంటి వద్ద పార్టీ నాయకులతో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణారావు మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఆరు సీట్లు బిజెపి, జనసేనకి, కేటాయించడం జరిగిందని, దీనిలో భాగంగా ఎస్‌టి రిజర్వుడు అయిన పోలవరం నియోజకవర్గంలో కూడా అధిష్టానం ఆదేశాల మేరకు జనసేన పార్టీకి సీటు ఇస్తున్నారని జోరుగా ప్రచారం జరుగుతుందని, ప్రస్తుత నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాస్ కు సీటు రాకపోవడం బాధాకర మైన విషయం అయినప్పటికీ అధిష్టానం ఆదేశాలకు కట్టుబడి తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీల గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి పూలపల్లి వెంకట్రావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు దొడ్డపనేని దుర్గాదేవి, బలుసు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - గణపవరం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలు వినియో గించుకోవాలని దీనికి ప్రభుత్వం వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తుందని గణపవరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దండు వెంకటరామరాజు (అర్ధవరం రాము) అన్నారు. మంగళవారం గణపవరం మండలం అర్ధవరం గ్రామం సచివాలయంలో జగనన్న ఆరోగ్య కార్యక్రమం గ్రామ సర్పంచ్ గాతల సుజాత అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా 322 మంది రోగులకు వైద్య సేవలు అందించారు. గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పీహెచ్ ఆర్ఎస్ సంతోష నాయుడు, క్యాంపు అధికారి డాక్టర్ షేక్ మొహమ్మద్, ఉన్నిసా బేగం, డాక్టర్ సాంబశివరావు పాల్గొని వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎంఎస్ ప్రభాకరరావు, సిహెచ్‌ఓ జే విల్సన్ బాబు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

లోకేశ్వరరావుకు అభినందనలు

విశాలాంధ్ర - లింగపాలెం : ఫైనాన్స్ కోర్సుకు సంబంధించి జాతీయ స్థాయిలో జరిగిన గణాంక నిర్ధారణ ప్రవేశ పరీక్షలో నాల్గవ ర్యాంకు సాధించిన ధర్మాజీగూడెం అనన్య పాఠశాలలో చదివిన శింగగూడెంకు చెందిన పోతుల లోకేశ్వరరావును అనన్య పాఠశాల యాజమాన్యం సత్కరిం చారు. పాఠశాల కరస్పాండెంట్ రాంబాబు, డైరెక్టర్ సీతారత్నకుమారిలు ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ పాఠశాలలో చదివిన లోకేశ్వరరావు జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకోవటాన్ని ప్రశంసించారు. ఈయన ఇంతటి స్థాయికి ఎదిగేందుకు క్రమశిక్షణతో లక్ష్యాన్ని సాధించారని, ప్రతీ విద్యార్థి ఈయనను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అనన్య పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది ఈయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లోకేశ్వరరావు మాట్లాడుతూ తాను చదివిన స్కూలైన అనన్య పాఠశాలలో పదవ తరగతిలో ప్రథమ స్థానంలో నిలిచే విద్యార్థికి తన పినతండ్రి పోతుల శ్రీనివాసరావు పేరుతో ప్రతీ ఏటా రూ. 10 వేలు నగదును ప్రోత్సాహకంగా అందిస్తానని తెలిపారు.

ధర్మరాజు ఆధ్వర్యంలో తాగునీరు సరఫరా

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం మండలం డి కుముదవల్లి గ్రామ ప్రజలు త్రాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారని జనసేన నాయ కులు మంగళ వారం తెలియ జేయగా వెంటనే స్పందించి శ్రీ లక్ష్మీ నారాయణ ఫౌండేషన్ వాటర్ ట్యాంకర్ ద్వారా వరుసగా 45వ రోజు త్రాగునీరు సరఫరా చేసిన ఉంగుటూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్ చార్జ్ పత్సమట్ల ధర్మరాజు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కుక్కల ముసలయ్య, బండి శ్రీను , బందేలు గణపతి, గ్రామ జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో సెల్ ఫోన్ చోరీలు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : వరుస సెల్ ఫోన్ చోరీలతో కొయ్యలగూడెం పట్టణ, మండల ప్రజలు , బెంబేలెత్తుతున్నారు. కొయ్యలగూడెం పట్టణంలో ప్రతిరోజు సెల్ ఫోన్ దొంగతనాలు ఎక్కువ అవుతున్నాయని గ్రామ ప్రజలు వాపోతున్నారు. నిర్మానుష్యంగా ఉన్న ప్రదేశాలలో కాపు కాసి మాయ మాటలు చెప్పి ద్విచక్ర వాహనాలపై వెళుతున్న వారి జేబులలో ఉన్న సెల్ ఫోన్ లను దొంగిలిస్తున్నారని , సెల్ ఫోన్లు దొంగలించేవారి ద్విచక్ర వాహనాలపై నెంబర్ ప్లేట్లు కూడా ఉండటం లేదని ప్రజలు తెలుపుతున్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో చాకచక్యంగా ఎక్కువ శాతం సెల్ ఫోన్లు దొంగలిస్తున్నారని ప్రయాణికులు తెలుపుతున్నారు. మంగళవారం పట్టణంలో తాడేపల్లిగూడెం రోడ్డులో గ్రామానికి చెందిన కొల్లూరు సత్యనారాయణ వద్ద నుండి రూ.25 వేల విలువగల సెల్ ఫోను దొంగిలించారని బాధితులు పేర్కొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల రోడ్డులో రెండు రోజుల క్రితం రూ.50 వేల విలువగల సెల్ ఫోను దొంగిలించారని పట్టణ ప్రజలు తెలుపుతున్నారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని చోరీలను అరికట్టాలని బాధితులు పేర్కొంటున్నారు.

వైసీపీ అరాచక పాలన అంతం కోసమే పొత్తు

విశాలాంధ్ర-ఏలూరు: వైసీపీ అరాచక పాలన అంతమొందించేందుకే టీడీపీ, బీజేపీ, జనసేన పొత్తు పెట్టుకున్నాయని టిడిపి ఎస్ సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మూడవ డివిజన్ టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాలాజీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తొలి నుంచి రాష్ట్ర ప్రయోజనాల కోసమే పరితపిస్తోందన్నారు. అందుకే 2014 ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కలిశాయని గుర్తు చేశారు. 2019 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్ర ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వ వైఖరితో అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారన్నారు. ఇలాంటి దుర్మార్గపు పాలన పోవాలంటే మరోసారి 2014 పరిస్థితులు పునరావృతం కావాల్సిన అవసరం ఉందన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు ఈఆలోచనలతోనే బీజేపీతో కలిశారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి 3వ డివిజన్ అధ్యక్షులు చనపతి వెంకటరమణ, సరి పెల్లి పెద్ది రాజు, దేవతోటి శ్రీను, బోన్ లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి జగన్ ప్రజా రంజక పాలన

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ముఖ్యమంత్రి జగన్ ప్రజా రంజక పాలన చేస్తున్నారని ఎంపీపీ గంజిమల రామారావు, పిఎసిఎస్ సొసైటీ అధ్యక్షులు మంతెన సోమరాజు, మాజీ ఎంపీపీ మట్టా సత్యనారాయణ ఉన్నారు. వైకాపా ఆవిర్భవించి 14 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నాయకులు ఆవిర్భావ దినోత్సవాన్ని పట్టణ పార్టీ అధ్యక్షుడు సంకు కొండలరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. బాలుర ఉన్నత పాఠశాల సమీపంలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి గంజిమల రామారావు, మంతెన సోమరాజు, మట్టా సత్యనారాయణ వైకాపా నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ పార్టీ స్థాపించినప్పటి నుండి రాష్ట్రంలో ఉన్న పేద ప్రజలందరికి లబ్ధి చేకూరే విధంగా సుపరిపాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పూలపల్లి రవికుమార్, సూది కొండల శివాజీ గణేష్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదల భవిష్యత్తే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - కైకలూరు : ప్రపంచ స్థాయిలో విద్యార్థులు పోటీపడే విధంగా వారిలో నైపుణ్య స్థాయిలు పెరిగేలా బైజూస్,ఏడెక్స్ వంటి అంతర్జాతీయ సంస్థలతో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బైలింగువల్ లాంగ్వేజ్‌లో అందిస్తున్నారని, పేద ప్రజల సొంత ఇంటి కల ఒక్క వైసీపీ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని కైకలూరు

పట్టణ పరిధిలో 3వేల పై చిలుకు ఇళ్ల స్థలములను పేదవారికి అందించా మని గుడ్ మార్నింగ్ కైకలూరు కార్యక్రమంతో ప్రజల ముందుకు వెళుతుంటే ప్రజలు తమ పిల్లలకు నాణ్యమైన విద్యను, పోషక ఆహారాలతో అందిస్తున్నారని కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు పేర్కొన్నారు. కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు కైకలూరు-5వ సచివాలయ పరిధిలో 6,7వ వార్డు లో 10వ రోజుగా జరిగిన గుడ్ మార్నింగ్ కైకలూరు కార్యక్రమమునకు నాయకులతో కలసి పాల్గొని ప్రజలకు శుభోదయం పలుకుతూ క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు.ఈ కార్యక్రమం లో ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్, జడ్పీటీసీ కురేళ్ళ బేబీ, సర్పంచ్ దానం మేరీ నవరత్న కుమారి,పల్లివాడ పిఏసియస్ అధ్యక్షులు గంగుల అశోక్, మహ్మద్ గాలిబ్ బాబు,కన్నా రమేష్, బందా నారాయణ, ముసలయ్య, నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో పెద్ద ఎత్తున చేరికలు

విశాలాంధ్ర-తణుకు : వైసిపి పాలన విధానాలతో విసిగిపోయి అత్యధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీలో జచేరుతున్నారని తణుకు మాజీ ఎమ్మెల్యే, టిడిపి జనసేన బిజెపి అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్తు టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ప్రభుత్వంతోనే బాగుంటుందన్న నమ్మకం ప్రజలలో వచ్చిందని రాబోయే కాలంలో ఈ కూటమి అధికారం చేపట్టడం ఖాయమని ఆయన వివరించారు. ప్రజల్లో మార్పు వచ్చింది అనేందుకు సంకేతమే ఇటీవల కాలంలో పెద్ద ఎత్తున జరుగుతున్న తెలుగుదేశం పార్టీ చేరికలని ఆయన అభివర్ణించారు.అత్తిలి మండలం పాలూరు గ్రామ పార్టీ అధ్యక్షులు అల్లూరి ధనరాజు ఆధ్వర్యంలో పలువురు యువకులు స్థానిక ఆరిమిల్లి ఇంటి నివాసం వద్ద టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆరిమిల్లి రాధాకృష్ణ ఆహ్వానించారు. పార్టీ విధానాలను ముఖ్యంగా చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ కార్యకర్తలకు ఈ సందర్భంగా ఆరిమిల్లి రాధాకృష్ణ సూచించారు.. ఈ కార్యక్రమంలో పాలూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అల్లూరి ధనరాజు ,అలా సత్యనారాయణ, కొయ్యల గోవిందరావు, పేట పండు, కాటంరాజు బాబు ,కొండే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ ఉపవాస దీక్షలు

విశాలాంధ్ర - లింగపాలెం : రంజాన్ పురస్కరించుకుని ముస్లిం సోదరులు మంగళవారం నుంచి ఉపవాస దీక్షలు చేపట్టారు. పవిత్ర దినాలైన 30 రోజుల పాటు ఈ దీక్షలు కొనసాగుతాయి. ఈ సందర్భంగా వీరు మసీదులకు వెళ్ళి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ప్రజలందరికి మంచి జరగాలని కోరుతూ మత గురువులు బోధించారు. ప్రజలు దేవుని పట్ల విశ్వాసంతో ఉండాలని గురువులు కోరారు.

జనరిల్ మందుల షాపు ప్రారంభం

విశాలాంధ్ర -ముసునూరు: మండలకేంద్రమైన ముసునూరులో జనరిక్ మందుల షాపును ముసునూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా,ఏలూరు ఎంపి అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్ ,నూజివీడు శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు ప్రారంభించారు.

అధిష్ఠానం నిర్ణయం శిరోధార్యం

విశాలాంధ్ర-టీ నరసాపురం: అధిష్ఠానం నిర్ణయం శిరోధార్యమని మాజీ జడ్పీటీసీ సభ్యులు నల్లూరి వెంకట చలపతి రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగు దేశం,జనసేన, బిజెపి పొత్తులో భాగంగా రాష్ట్రంలో ఏ పార్టీకి సీటు ఇచ్చినా ఆ నియోజకవర్గ అభ్యర్థిని గెలిపించడానికి పార్టీ శ్రేణులు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రం సర్వతోముఖాభి చంద్రబాబుతోనే సాధ్యం అన్నారు. ఏలూరు జిల్లాలోని పోలవరం అసెంబ్లీ నియోజకవర్గం సహా రాష్ట్రంలో పొత్తు ధర్మాన్ని పాటించాలి అన్నారు. తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నాయకులకు, కార్యకర్తలకు అధినేత సముచిత స్థానం కల్పిస్తారని ఆయన తెలిపారు. పొత్తులో త్యాగాలు తప్పవని కార్యకర్తలు విజ్ఞతతో ఆలోచించాలని హితవు పలికారు. నాయకులు కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి చంద్రబాబును ముఖ్య మంత్రిని చేసి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

అభ్యర్థి ఎవరైనా గెలిపిస్తాం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : తెదేపా జాతీయ అధ్యక్షులు చంద్రబాబు పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సీటును తెదేపాకి ఇచ్చినా, జనసేన పార్టీకి ఇచ్చినా తెలుగుదేశం జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు కలిసి పని చేస్తామని తెదేపా నాయకులు తంకట రమేష్ పేర్కొన్నారు. పొంగుటూరు కన్నాయిగూడెం గ్రామాల తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు పొంగుటూరు గ్రామంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఇరు పార్టీల నాయకులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించడం కోసం, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం కోసం తెలుగుదేశం జనసేన పార్టీలు ఒకటయ్యాయని, పోలవరం నియోజకవర్గం లో తెలుగుదేశం జనసేన పార్టీలలో ఎవరికి సీటు ఇచ్చిన తాము గెలిపించుకుంటామని తెలిపారు. 18 మందితో కూడిన సమన్వయ కమిటీని ఈ సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగడ రమేష్, గెలం సూర్య భాస్కర్, మద్దుకూరి కృష్ణ, కొడవటి రామకృష్ణ, పసుపులేటి పూర్ణ శేఖర్, తాడి ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మేక పిల్లలను బలిగొన్న గ్రామ సింహాలు

ఫిర్యాదులను పట్టించుకోని పాలకులు, అధికారులు

విశాలాంధ్ర -చాట్రాయి: ఎండనకా...... వాననకా...రేయనకా....పగలనకా....కాయకష్టం చేసి... జీవాలను పెంచుకుని జీవనం కొనసాగిస్తుంటే .... వీధి కుక్కలు ఒకేసారి 11 మేక పిల్లలను చంపేయడం వలన పెద్ద మొత్తంలో నష్టం జరిగిందని..... మా కష్టార్జితం వీధి కుక్కల పాలు అయిందని.... ఓ బాధితుడు ఆవేదన వ్యక్తం చేసిన వైనమిది. చాట్రాయి మండలం చనుబండ గ్రామంలో దళితవాడకు చెందిన మోదుగ జోజి మేకల పెంచుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. గత రెండు రోజుల క్రితం తన ఇంట్లో మేకల దొడ్డిలో ఉన్న మేక పిల్లలపై కుక్కలు దాడి చేసి 11 మేక పిల్లలను చంపాయి . బాధితుడు జోజి విశాలాంధ్రతో మాట్లాడుతూ ఒక్కొక్క మేక పిల్లకు రెండు మూడు నెలల వయసు ఉందని మరో రెండు మూడు నెలలు ఆగితే ఒక్కొక్క పిల్ల ఖరీదు రూ.10వేల వరకు వచ్చేదని కుక్కల దాడి చేసి చంపిన మేక పిల్లలు కొద్ది నెలలలో రూ.1లక్ష వరకు తన చేతికి వచ్చే ఆదాయం పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గడచిన 15 సంవత్సరాలుగా మేకల కాసుకుని జీవనం కొనసాగిస్తున్నానని తన కష్టాన్ని వీధి కుక్కలు పొట్టన పెట్టుకున్నాయని కన్నీళ్ళ పర్యంతం అయ్యారు. ప్రభుత్వ అధికారులు జోక్యం చేసుకొని తనకు నష్టపరిహారం ఇప్పించాలని కోరారు.

ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోరా?

సామాజిక చైతన్య వేదిక ఆర్గనైజర్ ఇవి శ్రీనివాసరావు మాట్లాడుతూ చాట్రాయి మండలం ని అతిపెద్ద గ్రామపంచాయతీ అయిన చనుబండలో పూర్వం నుంచి గొర్రెల మేకల పెంపకం దారులకు నిలయమైన గ్రామమని గతంలో కూడా అనేక సందర్భాల్లో వీధి కుక్కల దాడిలో గొర్రెలు మేకలు చనిపోయాయని మండల అధికారులకు వినతి పత్రాలు అందజేసినప్పటికీ పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. పాలకులు ....ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్య వైఖరి వల్లనే పదేపదే గొర్రెలు మేకలు చనిపోతున్నాయని జీవాలకు రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

పవన్ అవకాశం ఇస్తే .. పోటీ చేస్తా

విశాలాంధ్ర -భీమవరం: జనసేన - టిడిపి - బిజెపిలది అద్భుత కలయిక అని, 2014 రిపీట్ అవుతుందని, అద్భుత విజయం సాధిస్తామని మాజీ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీలో చేరేందుకు భీమవరం నుంచి వందలాది మందితో మాజీ ఎమ్మెల్యే రామాంజనేయులు మంగళగిరి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ నాయకత్వంలో పని చేయడం ఆనందంగా ఉందని, అటువంటి నాయకుడితో కలిసి పని చేయడం మనందరి అదృష్టమని అన్నారు. పవన్ కళ్యాణ్ అవకాశం ఇస్తే భీమవరం నుంచి పోటీ చేస్తానని, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సిపి చిత్తుగా ఓడిపోతుందని అన్నారు. రానున్నది టిడిపి జనసేన ప్రభుత్వమేనని, అన్ని స్థానాల్లో జనసేన టిడిపి బిజెపి అభ్యర్థులు విజయం సాధిస్తారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రగతి, ప్రజల స్థితిగతుల మెరుగుదలకు మూడు పార్టీలు కట్టుబడి ఉన్నాయని, ఈ కూటమి ఆవిర్భావంతో రాష్ట్ర పురోభివృద్ధికి ఒక బలమైన పునాదిపడిందని అన్నారు. భీమవరంలో జనసేన జెండాను ఎగరవేస్తామని, పవన్ కళ్యాణ్ కు పూర్తి మద్దతు తెలియజేయాలని అన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వరరావు, చినఅమిరం మాజీ సర్పంచ్ బుద్ధరపు శ్రీనివాస్ రాజు, మున్సిపల్ మాజీ చైర్మన్ మెరగాని నారాయణమ్మ, మాజీ కౌన్సిలర్లు గాదిరాజు తాతారాజు, ఎద్దు ఎసుపాదం, పంతం సతీష్, జనసేన లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఉండపల్లి రమేష్ నాయుడు, వీరవల్లి చంద్రశేఖర్, మల్లినిడి బాబీ, గంటా త్రిమూర్తులు, భీమవరం చిరంజీవి ఫ్యాన్స్ ప్రెసిడెంట్ చల్లా రాము, మానేపల్లి సూర్యనారాయణ గుప్తా, వబిలిశెట్టి రామకృష్ణ, కొప్పర్తి నరసింహరావు, నూకల విశ్వేశ్వరరావు, కొప్పినిడి బాబీ, నాగిడి శ్యాం బాబు, చింతా లక్ష్మణ్, సంజయ్, ప్రసాద్, మాదసు బాబీ, కొప్పర్తి కోటి, సుంకర చంద్, ఆకుల రాజ, వడ్డీ సుబ్బారావు, జంపన ఫణి తదితరులు పాల్గొన్నారు.

బంజారాలు అన్ని రంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర-టీ నరసాపురం: బంజారాలు అన్ని రంగాల్లో రాణించాలని టి నరసాపురం మాజీ సర్పంచ్ జరభల పూర్ణయ్య నాయక్ తెలిపారు. కృష్ణాపురం గ్రామంలో బంజారా బజరంగీ భేరి నూతన కమిటీని పూర్ణయ్య నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా జరభల చందా నాయక్, ప్రధాన కార్యదర్శి గా భూక్యా వేణు గోపాల్ నాయక్, కోశాధికారిగా ధరావత్తు రవి నాయక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చందా నాయక్, వేణుగోపాల్ లు మాట్లాడుతూ బంజారాల పురాణ పురుషుడు వీర హనుమాన్ నడిచిన ధర్మ మార్గంలో బంజారా జాతిని నడపడమే సంఘ కర్తవ్యం అని అన్నారు.

గుమ్మలూరులో పితాని ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-పోడూరు: మాజీ మంత్రి, ఆచంట టిడిపి అభ్యర్థి పితాని సత్యనారాయణ మండలంలోని గుమ్మలూరులో బుధవారం మండల టిడిపి

నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచార పాదయాత్ర జరిపారు. రాష్ట్రంలో జగన్ అరాచక పాలన నుంచి బయటపడటానికి సమర్థవంతమైన పాలనను అందించటానికి తెలుగుదేశం జనసేన బిజెపి కూటమిని గెలిపించాలని ఆయన కోరారు. తెలుగుదేశం, బీజేపీ, జనసేన కూటమి అధికారంలోకి వస్తే వెనుకబడిన రాష్ట్రాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తుందని ఆయన పేర్కొన్నారు.మండల టిడిపి నాయకులు స్థానిక టిడిపి నాయకులు మహిళా కార్యకర్తలు పితాని వెంట ఉన్నారు.

నేరాలపై సమీక్ష

విశాలాంధ్ర-జీలుగుమిల్లి: రాబోవు ఎన్నికల నిర్వహణపై సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పోలవరం డిఎస్ పి ఎస్ సురేష్ కుమార్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం జీలుగుమిల్లి సర్కిల్ కార్యాలయంలో నేరాలపై

సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది విధి నిర్వహణలో పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. జీలుగుమిల్లి, కుకునూరు సర్కిల్ పరిధిలో గల రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆంధ్ర తెలంగాణ రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్ట్‌ను పరిశీలించారు .తెలంగాణ రాష్ట్రం అశ్వరావుపేట పోలీస్ సిబ్బందితో రాబోవు ఎన్నికల గురించి చర్చించినట్లు ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి, కుక్కునూరు సిఐలు టి క్రాంతి కుమార్, శ్రీనివాసరావు, జీలుగుమిల్లి ఎస్ఐ వి చంద్రశేఖర్, వేలేరుపాడు ఎస్ఐ లక్ష్మీనారాయణ, బుట్టాయిగూడెం ఎస్ఐ కే వెంకన్న, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయ సెస్ బకాయిలను విడుదల చేయాలి

విశాలాంధ్ర - పెంటపాడు: పెంటపాడు గ్రంథాలయ సంస్థకు చెల్లించవలసిన సెస్ బకాయిలను చెల్లించాలని కోరుతూ పెంటపాడు శాఖా గ్రంథాలయ అధికారి ఎం.డి.జుల్ఫిఖర్ అలి, మంగళవారం ఎంపీడీవో సిహెచ్.బాలాజీ వెంకటరమణ కలిసి త్వరగా సెస్ బకాయి నిధులను విడుదల చేయాలని విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు. గ్రంథాలయ అభివృద్ధికి సెస్ చెల్లింపులు ఒక్కటే ఆదాయ వనరు కావున గ్రంథాలయ అభివృద్ధికుంటు పడకుండా సకాలంలో సెస్ బకాయిలను చెల్లించి గ్రంథాలయ అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా ఎంపీడీవో బాలాజీ కి, గ్రంథాలయ అధికారి అలి విజ్ఞప్తి చేశారు.

ఎస్సిలను దగా చేసిన జగన్

విశాలాంధ్ర - పాలకొల్లు: ఎస్సి లకు జగన్ ఇచ్చిన మాటను తప్పి మోసం, దగా చేశాడని ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు సతీమణి నిమ్మల సూర్య కుమారి విమర్శించారు. మంగళవారం మన పాలకొల్లు మన రామానాయుడు ఇంటింటి పాదయాత్రలో భాగంగా, పట్టణంలోని 11వ వార్డులో తన భర్త, టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి నిమ్మల రామానాయుడు ను గెలిపించాలని కోరుతూ, మహిళలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే నిమ్మల ను, గెలిపించాలని కోరుతూ, ఎమ్మెల్యే సతీమణి సూర్య కుమారి ఓటర్లను అభ్యర్థించారు. మహిళలతో కలిసి ఇంటింటికి వెళ్లి, మహిళలకు బొట్టు పెట్టి తన భర్తను గెలిపించాలని కోరారు. టిడిపి,జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని, ప్రజలకు మేలు జరుగుతుందని సూర్య కుమారి అన్నారు. ప్రధానంగా మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఏడాదికి మూడు ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు, కుటుంబంలో 18 సంవత్స రాలు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.15వేలు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాలు అందుతాయన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మేలైన పథకాలు అమలు జరుగుతాయన్నారు. రాష్ట్ర టిడిపి తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు కర్నేన రోజా రమణి, కర్నేన గౌరునాయుడు, మాజీ కౌన్సిలర్ బత్తుల మేరీ నిర్మల కుమారి తదితరులు పాల్గొన్నారు.

15న తపన చౌదరి ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు జిల్లా ప్రజలకు గత 16 సంవత్సరాలు గా తపన ఫౌండేషన్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు చేస్తూ అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి ఆధ్వర్యంలో ఏలూరులోని క్రాంతి కళ్యాణ మండపంలో ఈనెల 15న ఉదయం గం.10లకు గారపాటి సీతారామాంజనేయ చౌదరి ఆత్మీయులు, అభిమానులతో పార్టీలకు అతీతంగా సమావేశం ఏర్పాటు చేసినట్లు తపన చౌదరి మీడియా కోఆర్డినేటర్ సిహెచ్ ప్రసాద్ బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీలకు అతీతంగా ఏర్పాటుచేసిన ఈ సమావేశానికి ఏలూరు జిల్లాలో ఉన్న అభిమానులు, ఆత్మీయులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.



వైఎస్ఆర్ చేయూత చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-మండవల్లి: కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు ,శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ లు మంగళవారం మండవల్లి లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు జరిగిన 4వ విడత వైస్సార్ చేయూత రూ.9 కోట్ల 71 లక్షల 66 వేల చెక్కులను పంపిణీ చేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ మహిళా సాధికారతే ధ్యేయంగా సేవలు అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్ ని ఆశీర్వదించాలన్నారు. గొన్నవపూడి గ్రామంలో త్రాగునీరు కోసం ఇబ్బంది పడుతున్నామని పంచాయతీ కార్యదర్శి,సర్పంచ్ దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లిన ఎటువంటి స్పందన లేక గ్రామస్తులు వైయస్సార్ ఆసరా మీటింగ్ లో ఎమ్మెల్యే డిఎన్ఆర్ దృష్టికి తీసుకువెళ్లామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామ దుర్గాప్రసాద్, జడ్పీటీసీ ముంగర విజయనిర్మల, మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడి వెంకటేశ్వరరావు, ఏఎంసి చైర్మన్ చేబోయిన వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ తపాలా జీవిత బీమా సొమ్ము నామినీకి అందజేత

విశాలాంధ్ర -పెంటపాడు: గ్రామీణ తపాలా జీవిత భీమా ద్వారా అన్ని ఇన్సూరెన్స్ కంపెనీల కంటే పోస్ట్ ఆఫీసుల ద్వారా తక్కువ ప్రీమియం ఎక్కువ బోనస్ లభిస్తుందని తాడేపల్లిగూడెం పోస్టల్ సూపరింటెండెంట్ ముత్యాల శ్రీనివాస్ అన్నారు. ఆకుతీగపాడు గ్రామానికి చెందిన కొండేటి సువర్ణ రాజు అదే గ్రామ పోస్ట్ ఆఫీస్ ద్వారా గ్రామీణ తపాలా జీవిత భీమా పొందారు. ఆయన కేవలం ఒక సంవత్సరానికి మాత్రమే రూ. 13,430లు చెల్లించి, దురదృష్టవసాత్తు ప్రీమియం చెల్లించిన నెల రోజులకే ఆయన మరణించడంతో అర్ పి ఎల్ ఐ భీమాలో ఉన్న అవకాశం వలన నామిని అయిన అతని భార్య దీనమ్మకు క్లెయిమ్ అమౌంట్ రూ.1 లక్ష17వేల 111లు ఆకుతీగపాడు గ్రామ సచివాలయం వద్ద తాడేపల్లిగూడెం పోస్టల్ సూపరిండెంట్ శ్రీనివాస్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ తపాలా జీవిత భీమా 1995 లో ప్రవేశపెట్టబడిందని, ఇది ప్రతి గ్రామంలో ఉన్న పోస్ట్ ఆఫీస్ నందు తీసుకొనవచ్చని, మిగిలిన ఇన్సూరెన్స్ కంపెనీల కంటే తక్కువ ప్రీమియం, ఎక్కువ బోనస్ పోస్టల్ డిపార్ట్మెంట్ వారు అందిస్తున్నారన్నారు.గ్రామీణ తపాలా జీవిత భీమాను రూ.10వేల నుండి రూ.10 లక్షల వరకు చేసుకోవచ్చన్నారు.ఈ బీమా సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాసం వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ కొణతాల వెంకట్రావు, గ్రామ కార్యదర్శి డి.నాగదేవి,పోస్టల్ ఇన్స్పెక్టర్ ముత్యాల రాజు, మెయిల్ ఓవర్స్ జి.సుధీర్, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ జి.కృష్ణ, దాసం బూరయ్య, జాలపర్తి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు వ్యవసాయ పనిముట్లు పంపిణీ

విశాలాంధ్ర-జీలుగుమిల్లి: వాణిజ్య పంటలలో సమగ్ర సస్యరక్షణ వ్యవసాయ పనుల్లో వెట్టి సాకిరి నిర్మూలన అనే అంశాలపై గిరిజన రైతులకు అవగాహన కల్పించినట్లు సిటిఆర్ఐ హెడ్ శాస్త్రవేత్త డాక్టర్ వై సుబ్బయ్య తెలిపారు. సి టి ఆర్ ఐ సంస్థ గిరిజన ఉప ప్రణాళికలో భాగంగా జీలుగుమిల్లి సిటీఆర్ఐ లో వ్యవసాయ పనిముట్లను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా హెడ్ సుబ్బయ్య మాట్లాడుతూ సి టి ఆర్ ఐ డైరెక్టర్ డాక్టర్ మాగంటి శేషు మాధవ్ ఆదేశాల మేరకు గిరిజనులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి ఉప ప్రణాళికలో భాగంగా వ్యవసాయ పనిముట్లను ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి పావని మాట్లాడుతూ వాణిజ్య పంటలలో పంటకు ఉపయోగపడే కీటకాలను ఉపయోగపడని కీటకాల యొక్క వివరాలను తెలియజేశారు. మిత్ర కీటకాలను వృద్ధి చేసుకునే విధానంపై అవగాహన కల్పించారు. పంటలపై మందుల పిసికారి పై అవగాహన కల్పించారు. అనంతరం అర్హులైన గిరిజనులకు 50 మందికి పురుగుమందు పిచికారి స్ప్రేర్లు పనిముట్లు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సి టి ఆర్ ఐ శాస్త్రవేత్త ఎం వెంకటేష్, ఫారం మేనేజర్ టి. వెంకటేష్, రమేష్, సింహాచలం, సిబ్బంది గిరిజన రైతులు పాల్గొన్నారు.

నాబార్డు నిధులతో మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర-భీమడోలు: గ్రామీణ సంతలలో మౌలిక వసతులు కల్పనలో భాగంగా గ్రామీణ అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న నాబార్డ్ ద్వారా భీమడోలు గ్రామపంచాయతీ పరిధిలో రైతులు, గ్రామీణ ప్రజల సౌకర్యార్థం మార్కెట్ నిర్మాణం కోసం రూ. 15 లక్షలు గ్రాంట్ గా చైతన్య యువజన సంఘం ద్వారా మార్కెట్ నిర్మాణం కోసం మంగళవారం శాసనసభ్యులు వాసు బాబు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసు బాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతులు కోసం నాబార్డ్ సంస్థ ద్వారా నిర్మాణం చేపట్టడం పట్ల సంతోషం వ్యక్తం చేసారు. ఉమ్మడి జిల్లాలో తొలి నిర్మాణంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్, మాన్ సింగ్, జడ్పీటీసీ, పిఎసిఎస్ అధ్యక్షులు శ్రీనివాస్, చైతన్య యువజన అధ్యక్షులు పాల్గొన్నారు.

విద్యార్థులకు థైరాయిడ్ పరీక్షలు

విశాలాంధ్ర - పాలకొల్లు: పాలకొల్లు పట్టణంలోని జివి ఎస్వి ఆర్ఎం మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో 'నేషనల్ అయోడిన్ డెఫిషియన్సీ డిజార్డర్ కంట్రోల్ ప్రోగ్రాం' (ఎన్.ఐ.డి.డి.సి.పి) కార్యక్రమం కింద, మంగళవారం విద్యార్థులకు థైరాయిడ్ పరీక్షలు నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం రాయపూడి భవాని ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. వివర్స్ కాలనీ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారిణి డాక్టర్ హెనా తన సిబ్బందితో వచ్చి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 1 నుంచి 6వ తరగతి చదువుతున్న 90 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఈ పరీక్షలు చేశారు. యూనిక్ ఐడి ఇచ్చిన పిల్లలలో 18 మందికి సాల్ట్, 9 మందికి యూరిన్ శాంపిల్స్ సేకరించి డిఎంహెచ్ఓ కార్యాలయానికి పంపామని డాక్టర్ హెనా తెలిపారు. ఈ ప్రోగ్రాం కు సంబంధించి జిల్లాలో 13 సెంటర్లు మాత్రమే ఎంపిక చేసారని, వాటిలో మన పాలకొల్లు అర్బన్ కు వివర్స్ కాలనీ యు.పి.హెచ్.సి ఈ ప్రోగ్రాంకు ఎంపికైందని తెలిపారు. హెల్త్ సూపర్వైజర్ జి. అన్నామణి, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యంతో చదువుకోవాలి

విశాలాంధ్ర - కలిదిండి: విద్యార్థులు లక్ష్యంతో తమ చదువును కొనసాగించాలని ప్రొఫెసర్ సూద బత్తుల విజయ్ కుమార్ విద్యార్థిని, విద్యార్థులకు సూచించారు. మంగళవారం మండలంలోని తాడినాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ 10వ తరగతి విద్యార్థులకు కెరియర్ గైడ్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ అభిరుచికి అనుగుణంగా ఉన్నత విద్యలో సబ్జెక్ట్‌లో సాధన చేసి పట్టు సాధించాలన్నారు .విద్యార్థులు అవసరమైతే నైపుణ్యమును అలవర్చుకొని లక్ష్యం కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. విద్యార్థులు తాము ఎంచుకున్న వృత్తిలో ఉద్యోగాలలో విలువలతో కూడిన విద్యా, క్రమశిక్షణ, శారీరక శ్రమ లు కచ్చితంగా విజయ్ తీరాలకు చేరుస్తాయని తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తును ఊహించుకుని కావలసిన సానుకూల నైపుణ్యాలను అవగాహన చేసుకుంటే ఏదైనా సాధించగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో కలిదిండి మండల సంస్థ స్వచ్ఛంద సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు మారు బోయిన. రత్నారావు, అధ్యక్షులు గోదావరి. సత్యనారాయణ, చైర్మన్ పెటేటి. వివేకానంద, చిట్టూరి బాలకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు

ప్రజా రవాణా అధికారి

విశాలాంధ్ర - భీమవరం టౌన్ : మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, ఆర్టీసీ రంగంలో కూడా మహిళలకు ప్రముఖ స్థానం కలిగి ఉండటం ఎంతో గొప్ప విశేషమని, ప్రజా రవాణా అధికారి వీరయ్య చౌదరి అన్నారు. మంగళవారం ఆర్టీసీ కార్యాలయంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. భీమవరం మున్సిపల్ కమిషనర్ ఎం.శ్యామల మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని రాబోయే రోజుల్లో ఈ సంఖ్య గణనీయంగా పెరగాలని మహిళా సాధికారతే ధ్యేయంగా మనమంతా పనిచేయాలని అన్నారు. ఆర్టీసీలో ఇంతమంది మహిళా ఉద్యోగులు ఉండటం చాలా గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ ఎం చిత్ర బాను,జనవిజ్ఞాన వేదిక కన్వీనర్ సీ. హెచ్ రంగ సాయి, పలువురు మహిళా ఉద్యోగులు,పర్సనల్ ఆఫీసర్ ఎల్. గీతా వాణి, భీమవరం డిపో మేనేజర్ సత్యనారాయణమూర్తి, అకౌంట్స్ ఆఫీసర్ ఎస్ వి రావు, అసిస్టెంట్ మేనేజర్లు ఏ డి ఎల్ సుధారాణి, టీ ధనలక్ష్మి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

విష్ణులో ముగిసిన "టెక్నోవా 2కె24

విశాలాంధ్ర -భీమవరం: శ్రీ విష్ణు మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో సోమ, మంగళవారం నిర్వహించిన"టెక్నోవా 2కె24 జాతీయ స్థాయి మహిళా సాంకేతిక సదస్సు పలు వినూత్న ఆలోచనలకు సృజనాత్మకతలకు వేదికగా నిలిచింది. రెండు రోజుల పాటు జరిగిన "టెక్నోవా 2కె24లో పలు రాష్ట్రాల నుంచి విచ్చేసిన విద్యార్థినులు భవిష్యత్తు సాంకేతిక సవాళ్లు అధిగమించటానికి మేమున్నామంటూ పలు ప్రాజెక్టులు ప్రదర్శించి అబ్బురపరిచారు. సదస్సులో 46 ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన సుమారు 400 మంది విద్యార్థినులు పాల్గొని హ్యాకతాన్, మేకతాన్, ప్రాజెక్ట్ ప్రదర్శనలు, కోడింగ్ కాంటెస్ట్ పోటీలు, క్విజ్ ప్రోగ్రామ్స్, బిజినెస్ ఈవెంట్స్, టెక్నికల్ ట్రజర్ హంట్, జియో వాల్ కాంపిటీషన్, యంగ్ మేనేజర్, త్రీడి మోడలింగ్, సర్క్యూట్ క్రాఫ్ట్ ఈవెంట్, స్పాట్ ఈవెంట్స్ తదితరాంశాల్లో ఒకరితో ఒకరు పోటీ పడి ప్రదర్శించిన ప్రాజెక్టులు పలువురి చేత ప్రశంసలు అందుకున్నాయి. ఈ సందర్భంగా విశిష్ట అతిథిగా విచ్చేసిన బెంగుళూరు మైక్రోసాఫ్ట్ డిజైనర్ పవన్ కుసుమా విద్యార్థినులను ప్రశంసిస్తూ తమ స్వంత ఆలోచనలతో ఉన్నత శిఖరాలకు నిచ్చెనలు వేయాలని దేశంలోని కార్పొరేట్ రంగం ఉద్యోగస్తుల నుండి ఎటువంటి నైపుణ్యాలను ఆశిస్తుందో ఆ విధంగా నైపుణ్యాలను, ఆలోచనాతీరుని, మరియు వ్యక్తిత్వాన్ని రూపొందించుకోవాలన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. శ్రీనివాస రాజు మాట్లాడుతూ నేడు కార్పొరేట్ రంగంలో మహిళలు వివిధ రంగాల్లో రాణిస్తున్నారని, కాబట్టి మహిళా ఇంజినీర్లు, మహిళా మేనేజర్ల ఆవశ్యకత చాలా ఉందని అన్నారు. అందివస్తున్న అవకాశాలను సద్వినియోగ పరచుకోవడం కోసం విద్యార్థినులు నిరంతరం సాంకేతిక రంగంలోని నూతన విధానాలు, ప్రాజెక్ట్ రూపకల్పన రీతులు, మరియు నూతన మెళు కువలను అలవర్చుకోవాలని, తద్వారా తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. మంగళవారం ముగిసిన కార్యక్రమంలో పలు అంశాల్లో గెలుపొందిన విద్యార్థినులకు సర్టిఫికెట్స్, నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సదస్సు కన్వీనర్ డాక్టర్ ఎ. శ్రీకృష్ణ, వివిధ విభాగాధిపతులు, డీన్స్, అధ్యాపకులు, కళాశాల మరియు వివిధ ఇతర ఇంజినీరింగ్ కళాశాలల నుండి ఈ సదస్సుకు విచ్చేసిన విద్యార్థినులు పాల్గొన్నారు.

వైసీపీతోనే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి

విశాలాంధ్ర - దేవరపల్లి : ఆంధ్రప్రదేశ్లో వైసీపీ ఆవిర్భావంతోనే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతూ ఉందని దేవరపల్లి ఎంపీపీ కేవీకే దుర్గారావు దేవరపల్లి మండల వైసీపీ అధ్యక్షుడు కూచిపూడి సతీష్ పేర్కొన్నారు. దేవరపల్లి బస్టాండ్ వద్ద ఉన్న కాంప్లెక్స్ భవనంలో మంగళవారం వైసీపీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కేవీకే దుర్గారావు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి తన తండ్రి ఆశయాలను నెరవేర్చ టానికి వైసీపీ పార్టీని స్థాపించారని అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని అన్నారు. దేవరపల్లి మండల వైసీపీ అధ్యక్షుడు కూచిపూడి సతీష్ మాట్లాడుతూ ఎన్నో కష్టాలు ఎదుర్కొని రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకొని వచ్చి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి సాధించటానికి కృషి చేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జి జనార్ధన రావు, ఎంపీపీ దుర్గారావు, మండల వైసీపీ అధ్యక్షుడు కూచిపూడి సతీష్, గ్రామ వైసీపీ అధ్యక్షుడు దుగ్గిన గంగాధరరావు సర్పంచ్ కడిమి వీర కుమారి, వైసీపీ నేతలు పచ్చ రాంగోపాల్, మాధవరపు వెంకటేశ్వరరావు, కవల శ్రీనివాస్, కడిమిరాజు దుగ్గిన ప్రసాద్, దుద్దిన బాబి కామిశెట్టి, దుర్గారావు పైడికొండల సత్యనారాయణ, సిద్ధ సూర్యరావు, సూరిబాబు, శ్రీనివాస్, వెలగా శ్రీనివాస్ పాల్గొన్నారు

ఘనంగా వైసీపీ అవిర్భవ దినోత్సవం

విశాలాంధ్ర - సీతానగరం : వైసీపీ అవిర్భవ దినోత్సవ వేడుకలు మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో మంగళవారం జరిగాయి. సీతానగరంలోని వైసీపీ కార్యాలయంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు డాక్టర్ బాబు, ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, మండల కన్వీనర్ గంటా శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో అవిర్భవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి తండ్రి ఆశయాలకు తగ్గట్టు పేద ప్రజల సంక్షేమానికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రంలో వైసీపీ పార్టీకి ఒక ప్రత్యేకముద్ర వేశారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసే వైసీపీ ఘనవిజయం సాధించేలా అందరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండ్రపూ ముత్యాలు, ఉప సర్పంచ్ ద్వారంపూడి రామకృష్ణ, రైతు భరోసా చైర్మెన్ వలవల వెంకటరాజు, సొసైటీ అధ్యక్షుడు మట్టా వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - అమలాపురం : వైయస్సార్ పార్టీ 14 ఆవిర్భావ దినోత్సవం గొల్లగూడెం సచివాలయం పరిధిలోని స్థానిక హైస్కూల్ సెంటర్లో పార్టీ పతాకాన్ని పార్టీ కార్యకర్తలు నాయకులు మంగళవారం ఎగురవేశారు. అలాగే పట్టణ పరిధిలోని అన్ని సచివాలయాల వద్ద ఆయా వార్డు

కౌన్సిలర్ల ఆధ్వర్యంలో పతాక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అమలాపురం ఏరియా ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు ఫ్రూట్స్ అందజేశారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి పార్టీ పట్టణ అధ్యక్షుడు. మున్సిపల్ కౌన్సిలర్ సంసాని బుల్లి నానీ, మున్సిపల్ చైర్మన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్, వైసీపీ పార్టీ ఐటీ విభాగం అధ్యక్షులు గౌతం, కుడిపూడి భరత్, రుద్రరాజు నానీరాజు భూషణ్, దాసు, విత్తనాలు మూర్తి, కాజాబాబు, కలవకోలను ఉమా, రాయుడు త్రినాధరావు, మొల్లేటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - పెరవలి : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం పెరవలి గ్రామంలో గల దివంగత మాజీ ముఖ్య మంత్రి డాక్టర్.వైఎస్ రాజ శేఖరరెడ్డి విగ్రహానికి వైసీపీ

నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో యంపీపీ కార్చర్ల సీతారామ్ ప్రసాద్ యంపిటిసి బొక్కే వెంకటేశ్వరావు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

ముమ్మిడివరం స్వతంత్ర అభ్యర్ధిగా రేవతి

విశాలాంధ్ర - కాట్రేనికోన : ముమ్మిడివరం నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా నవభారత్ గ్రామీణ అభివృద్ధి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అంగాడి రేవతి పోటీ చేయనున్నట్లు పత్రిక ప్రకటనలో తెలిపారు. రానున్న ఎన్నికల్లో గెలుపు ఓటములను నేను కచ్చితంగా ప్రభావితం చేయగలనని ఆమె ప్రకటించారు. తన అభిమానులు, ఆత్మీయులు, శ్రేయోభిలాషులు, ఓటర్లు మద్దతు వ్యక్తిగతంగా ఉందని పేర్కొన్నారు. గెలిచినా గెలవకపోయినా మహిళలకు బలహీన వర్గాల వారికి ఒక ప్రేరణగా నిలుస్తానని అన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన చిర్ల

విశాలాంధ్ర - రావులపాలెం : నాడు-నేడు పథకంలో 16 లక్షల రూపాయలతో రావులపాడు శివారు పూరేటి వారి చెరువులో అభివృద్ధి చేసిన ఎంపీపీ ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ప్రారంభించారు. రావులపాడు కాలువ గట్టు వద్ద 21.50 లక్షల రూపాయలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా 10 లక్షల రూపాయలు పూరేటివారి చెరువులో బీసీ కమ్యూనిటీ హాల్‌కు మంజూరు చేయించారు.

మహిళా పక్షపాతి జగన్

విశాలాంధ్ర - తాళ్ళపూడి: రాష్ట్ర ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన ముఖ్యమంత్రి జగన్ సంక్షేమ మంత్రి కాదు, మహిళ పక్ష పాతి కూడా ఆయనే అని కొవ్వూరు వైకాపా ఇన్‌చార్జి ఎమ్మెల్యే తలారి వెంకట్రా వు అన్నారు. తాళ్ళపూడి మండలంలో వైఎస్సార్ చేయూత కార్యక్రమంలో చెక్‌లను అందచేశారు. ఈ సందర్భంగా బల్లిపాడు డి.వి.దానయ్య ప్రాంగణంలో మహిళలతో సోమవరం సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో 475 కోట్లు రూ. పాటలు సంక్షేమానికి ఖర్చు పెడితే, 278 కోట్లు చేయూత, జగనన్న తోడు అమ్మవడి వంటి మహిళా పథకాలకే ఖర్చు పెట్టారని అన్నారు. కొవ్వూరు నియోజకవర్గం లోని మూడు మండలాల ఓ మున్సిపాలిటీ లో నాల్గవ విడతగా 10వేల 893 గ్రూప్ లకు గాను20కోట్ల 63 లక్షల రూపాయలు నేరుగా బాంక్ ఖాతాలోకి జమ చేశారని అన్నారు. తాళ్ళపూడి మండలానికి ఈ నాలుగు దఫాలలో 81 కోటి 25 లక్షలు పంపిణీ చేశారని అన్నారు. ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్ మాట్లా డుతూ అన్ని వర్గాల వారికి అండగా వుండే జగనన్నను గెలిపించాలని కోరారు.

ఉపాధ్యాయుల జీతాల సమస్య పరించాలి

యూటీఎఫ్ ధర్నా

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం నగర పాలక సంస్థలో మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయుల జీతాల సమస్యను పరిష్కరించాలని మంగళవారం డీఈఓ ఆఫీస్ఎదుట ధర్నా యూటీఎఫ్ ధర్నా నిర్వహించింది. ఈ దర్నాలో జిల్లా అధ్యక్షులు పి.జయకర్ మాట్లాడుతూ సమస్యకు పూర్తి బాధ్యత ఎంఈఓ 1 బి. దిలీప్‌కుమార్, ఇతర అధికారులదేనని వివరించారు. రాష్ట్ర కార్యదర్శి అరుణకుమారి మాట్లాడుతూ అధికారుల అలసత్వం వల్ల ఉద్యోగుల కుటుంబాలు ఎంతో ఆర్థిక ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. ప్రధాన కార్యదర్శి ఏ షరీఫ్ మాట్లాడుతూ సమస్య పరి ష్కారం కోసం యూటీఎఫ్ తూర్పు గోదావరి జిల్లా, రాష్ట్ర కమిటీ చేస్తున్న కృషిని వివరించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రూపస్ రావు మాట్లాడుతూ సమస్య పరిష్కారానికి అధికారులపై ఒత్తిడి తేవాలని వివరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో నగర శాఖ అధ్యక్షులు అప్పారావు మాట్లాడుతూ డిఐ ఉపాధ్యాయుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని వారి ప్రవర్తన మార్చుకోవాలని వివరించారు. సమస్య పరిష్కారం కోసం రాష్ట్రస్థాయిలో జరుగుతున్న కృషిని రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వరరావు వివరించారు. సమస్య పరిష్కారం కోసం అవసరమైతే రాష్ట్రస్థాయిలో ఉద్యమం చేస్తామని ఆయన ఫోన్ ద్వారా ధర్నా శిబిరానికి వివరించారు. ధర్నా నేపథ్యంలో సంఘ నాయకులను చర్చలు ఆహ్వానించిన డిఎస్ఈఓ వాసుదేవరావు డివైఈవో నారాయణ, ఏడీలు సమక్షంలో చర్చలు జరిగాయి. జీతాలు సమస్య పరిష్కారం చేస్తామని ఎంఈఓ ఆఫీసులో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన వివరించి రాతపూర్వకంగా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షురాలు విజయ గౌరీ, కార్య దర్శులు ఎస్. రవిబాబు ,ఎం. రమేష్ బాబు, దయానిధి, ప్రకాశరావు, ఎం. శ్రీనివాస్, ప్రాంతీయ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిమ్మకు నేరెత్తనట్లు అధికారుల వ్యవహారం

విశాలాంధ్ర - కొవ్వూరు :నియోజకవర్గం లోని కొవ్వూరు, తాళ్లపూడి మండలంలో 20రాంప్‌లో ఉన్నాయి. వీటినుంచి నిత్యం ఇసుక ఎగుమతులు వైజాగ్, మద్రాసు ప్రాంతాలకు అనుమతులు లేకుండా తరలిపోతుంది. ఇవన్నీ అధికారులకు తెలిసిన వారు నిమ్మకు నేరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఇదిలా ఉండగా మంగళవారం ఉదయం కొవ్వూరు మండలం చెడిపిగ్రామ ఓపెన్ ర్యాంపు నుంచి ఒక భారీ టిప్పర్ లోడు చేసుకుని ఏలూరు వెళుతుంది. ఈలోగా రాత్రి జనసేన సైనికులు ఆ లారీని అడ్డుకొనీ పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ నేపథ్యంలో పోలీసు స్టేషన్లో ఏం జరిగిందో తెలియదు గాని లారీనీ వదిలేశారు. దీంతో లారీ బస్సు స్టాండ్ సెంటర్ మీదుగా వెళ్తూంటే అక్కడ ఉన్న కల్వర్టు శిథిలమైంది. ఇదే విధంగా మూడు మండలంలోని రోడ్డు, కల్వర్టులు శిథిలం అవుతున్నాయి. ఆర్అండ్‌బి అధికారులు సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడం పలు విమర్శలకు తావిస్తోంది.

పేదల సంక్షేమానికే నిరంతర పోరాటం

విశాలాంధ్ర - తాళ్ళపూడి : తాళ్ళపూడి మండలం పెద్దేవం గ్రామంలో సర్పంచ్ వెంకటరావు అధ్యక్షతన వైకాపా సీనియర్ నాయకులు తోట రామకృష్ణ ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీ 14వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. తోట రామకృష్ణ మాట్లాడుతూ ఆవిర్భావ వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని. నాయకులకు కార్యకర్తలతో అభిమానులకు అండగా ఉంటున్న మన ముఖ్యమంత్రి జగనని, పేదల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ముఖ్యమంత్రని, మరల 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా చేసు కోవాల్సిన అవసరం మనందరి మీద ఉన్నదని అలాగే ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్ కొవ్వూరు నియోజవర్గ ఎమ్మెల్యే గా తలారి వెంకట్రావు లను గెలిపించాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ వైస్ ప్రెసిడెంట్ బట్టు సుబ్బారావు, వైఎస్సార్సీపీ నాయకులు కోడి గంగరావు, నామన వీర వెంకట్రావు, లంక సత్యనారాయణ, తాళ్లపూడి మండలం ప్రచార కమిటీ అధ్యక్షులు నామ ప్రకాశం, పసలపూడి రాజశేఖర్, యండపల్లి వీర వెంకట సత్యనారాయణ, బట్టు బాలాజీ, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలి

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం, సూరంపాలెంలో ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాలలో "అంతర్ముఖ్" పేరిట స్టూడెంట్స్ పర్సనాలిటీ డెవలప్మెంట్ పై కార్యశాల జరిగింది. ఈ కార్యక్రమానికి వక్తగా ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు సతీష్ మాకెన పాల్గొని ప్రసంగించారు. ఒక విద్యార్థి తన వ్యక్తిత్వాన్ని ఎలా పెంపొందించుకోవాలి, మారుతున్న ప్రపంచానికి, టెక్నాలజీకి తగ్గట్టు ఎటువంటి నైపుణ్యాలను నేర్చుకోవాలి వంటి తదితర విషయాలపై డా సతీష్ ఇచ్చిన శిక్షణ, నేర్పించిన తీరు ఆదిత్య పాలిటెక్నిక్ విద్యార్థులకు ఎంతగానో ఆకర్షించాయి. ఈ సందర్భంగా ఆదిత్య కళాశాలల ప్రిన్సిపాల్ ఎస్‌టీవీఎస్ కుమార్ మాట్లాడుతూ జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థి దశలోనే మంచి లక్ష్యం ఏర్పాటు చేసుకోవాలి అందుకు అవసరమైన క్రమశిక్షణ, సమయ పాలన, చదువు పట్ల అంకితభావం కలగ చేయడంలో ఈ కార్యశాల ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ కార్యశాలలో పాలిటెక్నిక్ విద్యార్థులు, డీన్ఏవి మాధవరావు, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే వైసీపీ ధ్యేయం

విశాలాంధ్ర - ఏలేశ్వరం : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించడం జరిగిందని ప్రత్తిపాడు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, వైసీపీ ఇంచార్జ్ వరుపుల సుబ్బారావు అన్నారు. ఈ మేరకు మండలం లోని లింగంపర్తి గ్రామంలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఆవిర్భవ వేడుకలను ఆయన నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ కాలనీ వద్ద ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వరుపుల స్వగృహంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వరుపుల మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తండ్రి ఆశయ సాధనకై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆవిర్భవించారన్నారు. తండ్రి బాటలోనే తనయుడు అన్నట్లుగా నేడు వైఎస్సార్సీపీ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు దేశంలోనే అత్యంత ఆదరణ లభిస్తుందని అన్నారు. మరల ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్న వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని మరొక్కసారి ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూలీల సమస్యలు పరిష్కరిస్తా : ఆదిరెడ్డి

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ - జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ దినసరి కూలీలను కలుసుకున్నారు. స్థానిక దేవి చౌక్ లో వివిధ పనుల నిమిత్తం ప్రతిరోజు ఉదయం వందలాది మందిగా కూలీలు అక్కడకు చేరుకోవడం పరిపాటి. అయితే ఆదిరెడ్డి శ్రీనివాస్ మంగళవారం ఉదయాన్నే అక్కడ చేరుకుని దినసరి కూలీలను కలుసుకుని వారి ఇబ్బందులు తెలుసుకున్నారు. జగన్ ప్రభుత్వం కూలీల పట్ల అనుసరించిన తీరు, వింత నిబంధనలతో ఇసుక కొరత సృష్టించి పనులు లేకుండా చేయడం వల్ల ఏర్పడ్డ ఇబ్బందులను కూలీలకు గుర్తు చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం హయంలో ఏనాడు దినసరి కూలీలు ఇబ్బంది పడలేదని, ఇసుక కొరత లేకపోవడంతో నిర్మాణాలను సాఫీగా జరగడం వల్ల కూలీలకు నిత్యం పనులు ఉండేవన్నారు. అందు వల్ల వచ్చే ఎన్నికల్లో టీడీపీ జనసేన కూటమిని అధికారంలోకి తీసుకురావడం వల్ల దినసరి కూలీలు బతుకులు మెరుగుపడతాయన్నారు. అంతే కాకుండా రెండు పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా రాజమహేంద్రవరం సిటీ నుంచి తాను వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని, రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, రాజమహేంద్రవరం సిటీ లో తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే దినసరి కూలీలు సేద తీరేందుకు ఒక శాశ్వత భవనం నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నగర కమిటీ కార్య నిర్వాహక కార్యదర్శి పార్వతి సుందరి తదితరులు ఆయన వెంట ఉన్నారు.

రోడ్ సేఫ్టీపై అవగాహన

విశాలాంధ్ర - కాకినాడ : ప్రస్తుత సమాజంలో ప్రతి మనిషి తమ ఆనందాల కోసం ఇల్లు కట్టుకోవడానికి చెట్లను పొలాలను నాశనం చేస్తున్న పరిస్థితి. రోడ్లపై తల్లిదండ్రులు ఇచ్చిన వాహనాల ద్వారా అటు పొల్యూషన్‌కి ఇటు ధ్వని కాలుష్యానికి. ట్రాఫిక్ రూల్స్ తెలిసిన తెలియకుండా హెల్మెట్లు ధరించకుండా విచ్చలవిడిగా వాహనాలు నడపడం ద్వారా ఎంతోమంది ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు. ఎవరో చేసిన తప్పిదానికి అన్యం పుణ్యం తెలియని వారు కూడా ఈ రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు. ఇటువంటి విషయంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మోహన్ డిగ్రీ కాలేజ్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రతి ఇంటికి వెళ్లి మొక్కలు పెంచడం వల్ల కలిగే ప్రయోజనాలను రోడ్ సేఫ్టీ పై కలిగే ప్రయోజనాలపై అవగాహన కార్యక్రమాన్ని ప్రజలకు వివరించారు. స్థానిక పెనుమర్తి రాయుడుపాలెం గ్రామంలో మోహన్ డిగ్రీ కాలేజీ నేటి సమాజంలో భావితరాలు బతకాలి అంటే ప్రస్తుత సమాజంలో ప్రకృతిని నాశనం చేయకుండా భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరి పైన ఉందని ఈ విషయాన్ని అందరికీ తెలియజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్‌పి జి వెంకటేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్నికల సామాగ్రి తరలింపునకు శిక్షణా

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : సాధారణ ఎన్నికలు-2024 కి సంబంధించి సెక్టరల్ అధికారులు పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామాగ్రి తరలింపు పర్యవేక్షణా నుంచి రిసెప్షన్ కేంద్రాలకు చేరే వరకు విధులను అత్యంత ప్రాధాన్యతతో నిర్వహించాలని రాజమండ్రి రూరల్ అసెంబ్లీ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి జిల్లా జాయింట్ కలక్టరు ఎస్.తేజ్ భరత్ ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో 51- రాజమండ్రి రూరల్ అసెంబ్లీ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా జాయింట్ కలెక్టరు ఎస్.తేజ్ భరత్ సమక్షంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇందుకు సంబంధించి ఎన్నికల కమీషన్ జారీ చేసిన మార్గదర్శకాలు, ఎప్పటి కప్పుడు జారీ చేసే ఉత్తర్వులను ఖచ్చితంగా పాటించాల్సి ఉందన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం లో సహాయ రిటర్నింగ్ అధికారి/ డిప్యూటీ కలెక్టర్ సాయిబాబు రాజమండ్రి రూరల్ తహశీల్దార్ కె. అప్పారావు, కడియం తహశీల్దార్ వి.రమాదేవి , సెక్టార్ అధికారులకు, పోలింగ్ అధికారులకు, మైక్రో అబ్జర్వర్స్, బి ఎల్ వో లు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని ఓడించండి

విశాలాంధ్ర - కాకినాడ : మామిడికుదురు : భారత రాజ్యాంగాన్ని మార్చేస్తామన్న భారతీయ జనతాపార్టీని ఓడించండి అంటూ దళిత సంఘాల నేతలు పిలుపునిచ్చారు. ఈ మేరకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురులో మంగళవారం రిటైర్డ్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ భూపతి వెంకటపతి ఇంటి వద్ద దళిత సంఘాల నాయకుల సమావేశం నల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మామిడికుదురు మండల అంబేద్కర్ యువజన సంఘం, జిల్లా దళిత చైతన్య వేదిక, మాల మహనాడు, ఎమ్మార్పీఎస్, దళిత హక్కుల పోరాట సమితి, దళిత గిరిజన అదివాసి సంఘాలు పాల్గొన్నాయి. బీజేపీని ఓడించండి రాజ్యాంగాన్ని కాపాడండి అంటూ నాయకులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. త్వరలోనే తదుపరి కార్యాచరణ నిమిత్తం భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు నాయకులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బొంతు మణిరాజు, అంబేద్కర్ యువజన సంఘ అధ్యక్షుడు కలిగితి పళ్ళంరాజు, దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకుడు బత్తుల మురళీకృష్ణ, దళిత హక్కుల పోరాట సమితి కన్వీనర్ దేవ రాజేంద్రప్రసాద్, దళిత చైతన్య వేదిక సమన్వయ కర్త బత్తుల జనార్దనారావు, దళిత గిరిజన అదివాసి సంఘ రాష్ట్ర కన్వీనర్ చిలకపాటి శ్రీధర్, అంబేద్కర్ యువజన సంఘ ప్రధాన కార్యదర్శి మట్టా సత్తిబాబు నాయకులు బొడ్డపల్లి పుల్లయ్య, పాముల హర్షవర్దన్, కాకర విశ్వనాథం, బత్తుల జనార్దనారావు, రిటైర్డ్ ఎంఈవో నీతిపూడి చంద్రరావు, నాగబత్తుల రామారావు, రొక్కం వెంకటేశ్వరరావు, భూపతి విజయకృష్ణ, దీపాటి సత్యంబాబు, నూటుకుర్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అనుచితవ్యాఖ్యలు సహించం

విశాలాంధ్ర- రాజమహేంద్రవరం : ది. రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలుగుదేశం పార్టీ నగర కమిటీ ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో అనేక ఉన్నత పదవులు అనుభవించి బయటకు వచ్చిన పాలిక శ్రీను అనే వ్యక్తి గురువింద గింజ వంటి వాడని, ఇకపై అతను నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడకపోతే సహించేది లేదని హెచ్చరించారు. ఇటీవల వైఎస్సార్‌సీపీ నాయకుడు పాలిక శ్రీను ఆదిరెడ్డిపై చేసిన వ్యాఖ్యలను ఖండించారు .మీడియా సమావేశంలో కార్యనిర్వాహక కార్యదర్శి మరుకుర్తి రవి యాదవ్, తెలుగు యువత నగర అధ్యక్షులు ఉర్లంకల లోకేష్ టీడీపీ నగర కమిటీ కోశాధికారి శెట్టి జగదీష్, కార్యదర్శి లాల్ ఖాన్ (టిల్లు), మాజీ కార్పొరేటర్ కడలి రామకృష్ణ, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ కార్యదర్శి బంగారు నాగేశ్వరరావు, మైనారిటీ సెల్ నగర అధ్యక్షులు అహ్మద్, ప్రధాన కార్యదర్శి బషీర్, టీడీపీ నాయకులు సలాది ఆనంద్, కుంచే ఏసు పాల్గొన్నారు.

పేదల ముఖ్యమంత్రి జగన్

విశాలాంధ్ర - జగ్గంపేట : పేదల ముఖ్యమంత్రి జగనన్న అని కాకినాడ జిల్లా జెసియస్ కో ఆర్డినేటర్ ఒమ్మి రఘురామ్ అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవాన్ని జగ్గంపేట మండలంలోని గ్రామాల్లో ఆ పార్టీ శ్రేణులు మంగళవారం నిర్వహించారు. నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో రఘురామ్ ఆధ్వర్యంలో అవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించడంతో నియోజకవర్గ పార్టీ పరిశీలకులు పాటి శివ కుమార్ పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం భాణా సంచాలు కాల్చి కేక్ కట్ చేసి స్వీట్స్ పంచారు. తదుపరి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పెద్దాడ రాజిబాబు, తుల రాము, ఎస్ఏ గఫూర్, కరుటూరి రాజు, రావుల గణేష్ రాజా, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ కుయుక్తులు ఎదుర్కొవాలి

విశాలాంధ్ర - జగ్గంపేట : సీఎం జగన్ రాజకీయ కుయుక్తులు చేస్తున్నారని వాటిని ఎదుర్కొనేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ పిలుపునిచ్చారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ కార్యకర్తల సర్వసభ్య సమావేశానికి పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ హాజరయ్యారు. తొలుతగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ పార్టీలోకి వస్తున్న ప్రతి ఒక్కరిని స్వాగతించాలని ఎవరికి ఉండే ప్రాధాన్యత వారికి ఉంటుందన్నారు. రేపు రాబోయే ఎన్నికల్లో జ్యోతుల నెహ్రూ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి, గోకవరం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు డిప్రెషన్‌కు లోనుకావద్దు

విశాలాంధ్ర - కరప : నక్కా సూర్యనారాయణమూర్తి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2023-24 సంవత్సరానికి 10వ తరగతి పరీక్షలకు హాజరు అవుతున్న 244 మంది విద్యార్థులకు పాఠశాలలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. దీనికి ముఖ్యఅతిథిగా సన్రైజ్ హాస్పిటల్ ఆర్థోపెడిక్ డాక్టర్ బొండా సూర్యరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పరీక్షల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, మన భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడంలో 10వ తరగతి పరీక్ష ఫలితాల యొక్క ప్రభావం మొదలైన అనేక విషయాల గురించి వివరించారు. 100% ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరప మండల ఎంఈఓ 2 పత్తి సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి స్వర్ణ రాణి, కరప గ్రామ మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు, పాఠశాల మాజీ చైర్మన్ కూనపరెడ్డి వీర్రాజు, స్టాఫ్ సెక్రెటరీ మారిశెట్టి రమేష్, టి శ్రీనివాస్, కె ఈశ్వర్, అనంతలక్ష్మి పాల్గొన్నారు.

నూకాంబిక అమ్మవారి బుట్టగరగ ప్రారంభం

విశాలాంధ్ర - ఆలమూరు : ఉభయ గోదావరి జిల్లాల ఆరాధ్య దైవంగా ప్రసిద్ధిగాంచిన ఆలమూరు మండలం చింతలూరు శ్రీనూకాంబిక అమ్మవారి ఉత్సవాలకు అంకురార్పణ జరిగింది. మంగళవారం బుట్ట గరగ ఎత్తు ఉత్సవాన్ని దేవస్థానం ఆధ్వర్యం లో మంగళ వాయిద్యాల మధ్య ప్రారంభమైంది. 15 రోజులు అమ్మవారికి పసుపు, కుంకుమ, బియ్యము, వేపాకుతో ప్రత్యేకంగా అలంకరించిన తాటాకు బుట్టతో గ్రామోత్సవం నిర్వహిస్తారు. అనంతరం పౌర్ణమి రోజు నుండి అమావాస్య వరకు 15 రోజులపాటు మోదుగు పువ్వుల (కొత్త పువ్వు, పాత పువ్వు) ఉత్సవాలు జరుగుతాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు నూకపెయ్యి సూరిబాబు, జూనియర్ అసిస్టెంట్ భాస్కర్ శ్రీనివాస్, ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు, గ్రామస్తులు, ఆసాదులు పాల్గొన్నారు.

నాన్ డిస్ట్రక్టివ్ టెస్టింగ్ శిక్షణతో ప్రయోజనకరం

విశాలాంధ్ర - రాజానగరం : నాన్ డిటెక్టివ్ టెస్టింగ్ శిక్షణ తరగ తులు మెకానికల్ ఇంజినీరింగ్ విద్యా ర్థులకు ఎంతో ప్రయోజనకరమని గైట్ డైరెక్టర్ డాక్టర్. ఎం .శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని గైట్ అటాన మస్ కళాశాలలోని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం, హైదరాబాద్‌కి చెందిన సినర్జ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో నాన్ డిస్ట్రక్టివ్ టెస్టింగ్ అనే అంశంపై మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని మంగళ వారం సందర్శించిన ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ పూర్తి అయిన తర్వాత విద్యార్థులు ప్రగతికి శిక్షణ ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ పిఎంఎంఎస్ శర్మ,మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎ.నిర్మలాదేవి, సినర్జిమ్ ఇండియా సీఈఓ జి.విజయ్ కుమార్, ట్రైనర్ కె. వెంకటేశ్వరరావు,మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ప్రాజెక్టు పనులు వేగవంతం చేయండి

హైకోర్టులో న్యాయవాది వర్మ పిటిషన్ దాఖలు విచారణకు ఆదేశం

విశాలాంధ్ర - అమలాపురం : దశాబ్దాలుగా నత్తనడక నడుస్తున్న కోటిపల్లి-నరసాపురం రైల్వే ప్రాజెక్ట్ నిర్మాణాలను వేగవంతం చేయించాలని. రాష్ట్ర హైకోర్టులో అమలాపురానికి చెందిన సీనియర్ అడ్వకేట్ రమేష్ చంద్ర వర్మ.పిటిషన్ దాఖలు చేశారు. కోటిపల్లి, నరసాపురంబ రైల్వే ప్రాజెక్ట్‌కి 369 హెక్టార్ల భూమి సేకరించాల్సి ఉండగా నేటికీ కేవలం 163 హెక్టార్ల భూమిని సేకరించారు. ఇప్పుడు కొత్తగా 421 హెక్టార్ల భూమి అవసరం అనీ రాజ్యసభలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు వెల్లడించిన నేపథ్యంలో అమలాపురంకి చెంది ప్రస్తుతం విశాఖ పట్నంలో ఉంటున్న సీనియర్ న్యాయవాది రమేష్ చంద్ర వర్మ ఈనెల 6న హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. ముఖ్యమైన అంశాలు పరిశీలించడానికి మరియు ప్రాజెక్ట్‌ను పూర్తి చేయడానికి గౌరవ కోర్టు పర్యవేక్షణలో నిపుణుల కమిటీని నియమించాలని పిటిషన్‌లో కోరారు. కోటిపల్లి, నర్సాపూర్ రైల్వే లైన్ యొక్క ప్రస్తుత అలైన్‌మెంట్ ప్రకారం ఎన్‌హెచ్ 216 సమీపంలో భూసేకరణ పరిహారం రేట్ల సమగ్ర పునఃపరిశీలనను నిర్వహించడం, వాటి యొక్క అధిక వాణిజ్య విలువను పరిగణనలోకి తీసుకోవడం. భూ యజమానులతో పారదర్శకంగా కమ్యూనికేషనైజ్ చెయ్యాలని కోరారు. కోటిపల్లి, నర్సాపూర్ రైల్వే లైన్ యొక్క ప్రస్తుత అలైన్‌మెంట్ మరియు ప్రత్యామ్నాయ అలైన్‌మెంట్‌లను సమగ్రంగా మూల్యాంకనం చేయడం, పర్యావరణ ప్రభావం, భూసేకరణ అవసరాలు మరియు ప్రాంతానికి సంభావ్య సామాజిక ఆర్థిక ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోవడం, ప్రత్యామ్నాయ అలైన్‌మెంట్‌ల వద్ద భూసేకరణ పరిహారం రేట్ల సమగ్ర పునఃపరిశీలన నిర్వహించడం. కోటిపల్లి, నర్సాపురం రైల్వే ప్రాజెక్టు బ్యాలెన్స్ నిర్మాణం పూర్తి చేసేందుకు ఉత్తమమైన అలైన్‌మెంట్‌ను చేపట్టాలని సూచించారు. ప్రాజెక్ట్ ప్రణాళిక అమలు దశల అంతటా పారదర్శకంగా మరియు సమ్మిళిత ప్రజా భాగస్వామ్యాన్ని నిర్ధారిం చడానికి. ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి మార్కెట్ రేట్లను భూ యజమానులకు ఇవ్వడా నికి హైకోర్టు పరిధిలో కమిటీ వేయాలని వర్మ కోరారు. పిటీషన్‌ను విచారణకు స్వీకరించిన హైకోర్టు ప్రతివాదులకు నోటీసులు జారీ చేసినట్లు వర్మ తెలిపారు.